అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 09 ఏప్రిల్ 2023



ఎంఆర్ఆర్ రోడ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-రాజపేట

మండలపరిధిలోని బొందుగుల నుండి పారుపల్లి, బొందుగుల నుండి కురారం, ,సోమవారం నుండి నెమలి, పారుపల్లి నుండి సోమవారం గ్రామాలకు ఇటీవల ఎంఆర్ఆర్ నిధుల కింద రూ.20 లక్షల నిధులు మంజూరయ్యాయి.ఆ పనులు ఇటీవల పూర్తి పూర్తయ్యాయి.ఆ రోడ్లను ప్రభుత్వ విప్ గొంగిడి సునీత శనివారం రోడ్లు వేసిన పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.కాంట్రాక్టర్ తిరుపతిరెడ్డిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాదగిరిగౌడ్,సంధిల భాస్కర్‌గౌడ్, బీఆర్ఎస్వీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కుల్ నవీన్‌కుమార్, పల్లె సంతోష్‌గౌడ్, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీ సభ్యులకు సన్మానం

భువనగిరి : మహాత్మాజ్యోతిరావుపూలే 197 వ జయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు రామచంద్రయ్య కోరారు. శనివారం స్థానిక ఎస్వీ కాన్ఫరెన్స్‌హాల్‌లో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన విద్యావంతుడు మిర్యాల శ్రీనివాస్‌కు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల రాష్ట్ర కమిటీలో కన్వీనర్‌గా, రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన జూకంటి ప్రవీణ్‌కుమార్‌కు ఉత్సవ కమిటీలో కో- ఆర్డినేటర్‌గా అవకాశం రావడం చాలా సంతోషకరమన్నారు.ఈ సందర్భంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో మిర్యాల శ్రీనివాస్, జూకంటి ప్రవీణ్ కుమార్‌లను పూలమాలలతో, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ అశోక్, కోకన్వీనర్లు వెంకటేష్, రావులరాజు,ఏశాల అశోక్, బాలరాజు, నర్సింహస్వామి, కొత్త బాలరాజు, నాయకులు బెండె శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు మోడీ ఏమిచ్చారో చెప్పాలి..?

- వాగ్దానాలు, హామీలను మరిచిన మోడీ గో బ్యాక్
- కృష్ణ నీటి బోర్డుతో తేలని నీటి వాటా
- రాష్ట్రాల హక్కులను తమ చేతుల్లోకి తీసుకోవడం దుర్మార్గమైన చర్య
- హామీలను విస్మరించిన మోడీ మరోసారి రాష్ట్రానికి వస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు
- సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నెల్లికంటి సత్యం



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రానికి అనేకమార్లు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలు, రాష్ట్ర విభజన సమయంలోని హామీలను మరచి నేడు రాష్ట్రానికి రావడం విచారకరమని, తెలంగాణకు మోడీ ఏం ఇచ్చారో చెప్పాలని సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. గత తొమ్మిది ఏండ్లలలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా రాష్ట్రానికి వస్తున్న మోడీ రాకను నిరసిస్తూ సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. సీపీఐ(ఎం), సీపీఐ కార్యాలయాల నుండి బస్టాండ్ వద్ద గల సుభాష్ విగ్రహం నుండి జిల్లా కోర్టు వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గతంలో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నేటికి నెరవేరలేదన్నారు. తెలంగాణకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాజీపేటకు ఇస్తానని చెప్పి నేటికీ నిధులు కేటాయించలేదని ఆరోపించారు. ఆదేవిధంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కూడా నిధులు కేటాయించలేదని, ఎన్‌టీపీసీ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని దానిని కూడా విస్మరించారని, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని నేటికీ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఆంధ్రాలో పోలవరానికి జాతీయ హోదా ఇచ్చినట్టు తెలంగాణలో ఏదైనా సాగు నీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలన్నారు. కాళేశ్వరం, రంగారెడ్డి - పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తారు అనుకుంటే దానికి అతీగతి లేదన్నారు. కృష్ణ బోర్డును ఏర్పాటు చేసి తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవడం వల్ల నేటికీ రాష్ట్రాల నీటి వాటా తేల్చలేదని చెప్పారు. చివరకు రాష్ట్రాల పరిధిలోని అధికారాలను కూడా తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే విద్యా విద్యుత్‌కు సంబంధించి హక్కులను తమ ఆధీనంలోకి తీసుకొని ఇష్టారితిగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగాన్ని కారు చౌకగా ప్రయివేటు వాళ్లకు కట్టబెడుతున్నారని, ఈ విధానాలకు పూర్తిగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని నడిగూడెం- బీబీనగర్ రైలు మార్గాన్ని డబ్లింగ్ చేస్తామని నేటికి చేయలేదని, కాజీపేట, మాచర్ల రైల్వే లైన్‌కు గతంలో 10 కోట్లు కేటాయించి సర్వే చేయాలని, సర్వే చేసిన నేటికి నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. గతంలో మంజూరు చేసిన ఐటీఐఆర్ ప్రాజెక్టును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మోడీ రాకను రాష్ట్ర ప్రజల నిరసనను అర్థం చేసుకొని గతంలో ఇచ్చిన వాగ్దానాలు, విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరో మారు తెలంగాణ రాష్ట్రానికి వస్తే భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ప్రజల ఆగ్రహానికి మోడీ గురికాక తప్పదని హెచ్చరించారు. మోడీ తెలంగాణలోని ప్రభుత్వ రంగ ఆస్తులను అమివేస్తూ తెలంగాణ రాష్ట్ర విభజన చట్టాన్ని పక్కనపెట్టి రాష్ట్రాన్ని అస్థిర పరిచేలా కుట్ర చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని ఫ్లోరైడ్ ప్రాంతమైన నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్బీసీ, డిండి ఎత్తిపోతల పథకం, రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుగాని కనీసం జాతీయ హోదా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న గిరిజన యూనివర్సిటీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణలోని సహజ వనరులు, సింగరేణి ప్రయివేటీకరణ చేయడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. గతంలో రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో మోడీ సింగరేణిని ప్రయివేటీకరణ చేయమని చెప్పి నేడు బొగ్గు గనులకు టెండర్లు వేయటం సిగ్గుచేటని విమర్శించారు. అబద్ధాలకోరు మోడీ ఇప్పటికైనా గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు తుమ్మల వీరారెడ్డి, లోడంగి శ్రవణకుమార్, నారి అయిలయ్య, బండ శ్రీశైలం, పబ్బు వీరస్వామి, పాలడుగు నాగార్జున, సిహెచ్. లక్ష్మీనారాయణ, ఎండీ.సలీం, పీ.నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, కర్నాటి మల్లేశం, తుమ్మల పద్మ, మల్లం మహేష్, పరిపూర్ణచారి, కుంభం కృష్ణారెడ్డి, గాదె రమేష్, లెనిన్, దండెంపల్లి సరోజ, అద్దంకి నర్సింహ, గాదె నర్సింహ, యాదయ్య, నగేష్, మధు, రవీందర్, కొండ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

వాగ్దానాలు, హామీలను విస్మరించిన మోడీగోబ్యాక్

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

భువనగిరి :తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు వాటాలలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరాకరిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ విమర్శించారు.శనివారం భువనగిరి జిల్లాకేంద్రంలో బాబు జగ్జీవన్‌రావు విగ్రహం



భువనగిరి

ముందు తెలంగాణ రాష్ట్రానికి మోడీ రాకను నిరసిస్తూ ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అనేకమార్లు వచ్చిన ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన వాగ్దానాలు తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలోని హామీలను మరిచి నేడు రాష్ట్రానికి రావడం విచారకరమని విమర్శించారు.మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని సమస్యలను పరిష్కరించకుండా అనేకసార్లు తెలంగాణ రాష్ట్రాన్ని పర్యటించారని, ఏమి ఉద్ధరించారని ప్రశ్నించారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో 8 మండలాల్లో సాగునీరు అందిస్తున్న మూసీని ప్రక్షాళన చేయకుండా మూసీ కోసం ఒక్క పైసా కూడా కేటాయించలేదన్నారు. మొన్న జరిగిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు కేటాయిస్తే, కేంద్ర బడ్జెట్‌లో ఒక పైసా కూడా ఇవ్వలేదన్నారు.అదే నమామి గంగా పేరుతో బడ్జెట్‌లో రూ.వేల కోట్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజల బాధలు మీకు అర్థం కావట్లేదని ప్రశ్నించారు.ఎంఎంటీఎస్ రైల్వే విషయంలో అనేకసార్లు వాగ్దానాలు చేశారన్నారు. రాయగిరి వరకు ఎంఎంటీఎస్ రైలు విషయంలో కూడా ఏమాత్రం చొరవ తీసుకున్న పరిస్థితి లేదన్నారు.బీబీనగర్ ఎయిమ్స్‌లో ప్రాథమిక చికిత్స జరుగుతున్న అనేక విభాగాలు 43 విభాగాలు పనిచేయాల్సిన ఎయిమ్స్‌లో 26 విభాగాలు మాత్రమే పనిచేస్తున్నాయన్నారు.అందుకే ఎయిమ్స్‌కు సంపూర్ణమైన నిధులు ఇచ్చి ఆ రకంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా తెలంగాణకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాజీపేటకు ఇస్తానని చెప్పి నేటికు నిధులు కేటాయించలేదని విమర్శించారు.బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కూడా నిధులు కేటాయించలేదని,ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని దానిని కూడా విస్మరించారని ,గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని నేటికి ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు.సింగరేణి వంటి సంస్థలను పూర్తిగా ప్రయివేటీకరించడానికి పూనుకుంటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.తాజాగా సింగరేణిలో మరోసారి బొగ్గు గనుల వేలానికి కేంద్రం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమత్వ విధ్వంసానికి మోడీ ప్రభుత్వం పాల్పడుతున్నదని దేశంలో లాభాలతో నడిచే బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను, ఉక్కు, బొగ్గు, రైల్వే, విమానయానం ,ఆయిల్ కంపెనీలు, నౌకాశ్రయాలు,చివరకు రక్షణ రంగంతో సహా ఒకటేమిటి అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేసేలా చట్టాలు చేశారని తెలిపారు.ఇలాంటి మోసపూరిత కార్పొరేట్ సంస్థలకు దేశాన్ని అమ్మి వేస్తూ తిరిగి కార్పొరేట్లపై ఆధారపడి సార్వభౌమత్వాన్ని



సూర్యాపేట

కోల్పోయేలా పూనుకుంటున్నారని పేర్కొన్నారు.సీబీఐ,ఈడీలను ప్రతిపక్షాల కోసమే ఉపయోగిస్తున్నారని విమర్శించారు.బీజేపీలోని అవినీతిపరులపై కేసులు నమోదు చేయడం లేదన్నారు. ప్రతిపక్ష నేతలు బీజేపీలోకి వెళ్తే వారిపై కేసులు లేకుండా చేస్తున్నారన్నారు.ఫాసిస్టు ధోరణులకు కేంద్రబిందువుగా మారి అనేక అవినీతిపరులకు అండగా ఉంటున్న మోడీ తనను వ్యతిరేకించే రాష్ట్రంలో రూపాయి కూడా సహాయం చేయకుండా ఫెడరల్ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. ఈ తరుణంలో నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటనను ప్రజలందరూ వ్యతిరేకించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ,జీఎంపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మాయ కృష్ణ, మద్దెపురం రాజు, గడ్డం వెంకటేష్, వనంరాజు, సందెల రాజేష్, బోడభాగ్య ఎదునూరి మల్లేశం, ఎల్లంల సత్యనారాయణ, వడ్డెబోయిన వెంకటేష్, బందెల ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య దండుగిరి, కోట వీరబ్రహ్మం, బుగ్గ చంద్రమౌళి, కూకుట్ల కృష్ణ,పార్వతి బాలకృష్ణ, మద్దెపురం బాలనర్సింహ, కొక్కొండ లింగయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చని..


మోడీకి రాష్ట్రానికి వచ్చే అర్హత లేదు

సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

సూర్యాపేట : రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని మోడీ రాష్ట్రానికి వచ్చే అర్హత లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నల్లాలబావి సెంటర్ లో 'మోడీ గో బ్యాక్' అని నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గనులకు టెండర్లు పిలిచిన నరేంద్రమోడీకి తెలంగాణలో అడుగుపెట్టే నైతిక హక్కు లేదని విమర్శించారు. తెలంగాణకు తీరని అన్యాయం చేసిన మోడీ వందే భారత్ రైలు ప్రారంభం కోసం హైదరాబాద్ పర్యటనను నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా నిరసన తెలియజేస్తున్నామన్నారు. విభజన హామీలైన బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా, గిరిజన విశ్వవిద్యాలయం లాంటి రాష్ట్ర విభజన హామీలు అమలు లేదన్నారు.బీజేపీ ప్రభుత్వ విధానాల వలన దేశంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను దేశ సమైక్యత, సమగ్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రమాదకర ఫాసిస్టు నిరంకుశ హిట్లర్ పాలన కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజ్యాంగానికి, దేశ సమైక్య, సమగ్రతలకు, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసానికి బీజేపీ ప్రభుత్వం తలపెడుతున్నదన్నారు.రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమత్వం విధ్వంసానికి మోడీ ప్రభుత్వం పాల్పడుతున్నదన్నారు.దేశంలో లాభాలతో నడిచే ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు ఉక్కు, బొగ్గు, రైల్వే, విమానయానం,ఆయిల్ కంపెనీలు, నౌకాశ్రయాలు ఆఖరుకు రక్షణ రంగంతో సహా ఒకటేమిటి అన్ని రంగాలను ప్రయివేటీకరణ చేసేలా చట్టాలు అమలు చేస్తున్న మోడీ, అదానిలాంటి మోసపూరిత కార్పొరేట్ సంస్థలకు దేశాన్ని అమ్మివేస్తూ తిరిగి కార్పొరేట్లపై ఆధారపడి సార్వభౌమత్వాన్ని కోల్పోయే విధంగా మోడీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి ,బొగ్గు బావుల ప్రైవేటీకరణ చేయడం మూలంగా కార్మికులు కొట్లాడి తెచ్చుకున్న హక్కులను నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోటగోపి,జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నర్సింహారావు,మేకనబోయిన శేఖర్, వేల్పుల వెంకన్న, మేకనబోయిన సైదమ్మ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సీఐటీయూ పట్టణ కన్వీనర్ మామిడి సుందరయ్య, రైతుసంఘం నాయకులు నారాయణ,వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల ఊడల చెట్టు నర్రా

- ఆయన జీవితం ఎందరికో ఆదర్శం
- నేడు ఆయన వర్ధంతి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆయన జీవితం ఆద్యాంతం పారదర్శకం.. ఆయన అతి సాధారణ జీవితం నేతలకు ఆదర్శం.. కళాకారులుగా జానపద సంభాషణలు.. చతురోక్తులు.. సామెతలు.. పిట్ట కథలతో అనర్గళంగా మాట్లాడే మాటలకు ప్రజానీకం ఆకర్షితులై ఆయనను అనుసరించేవారు. ఆయనే ఉద్యమాల ఊడల చెట్టు, ప్రముఖ కమ్యూనిస్టు నేత, సాయిధ పోరాటయోధుడు నర్రా రాఘవరెడ్డి. నేడు ఆయన 9వ వర్ధంతిన ఆయనను స్మరించుకుంటూ నవతెలంగాణ ప్రత్యేక కథనం.. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో రాఘవరెడ్డి జన్మించారు. ప్రజల పక్షానే ఉంటూ వారి కోసం అహర్నిశలు పాటుపడిన విప్లవ యోధుడు నర్ర రాఘవరెడ్డి నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నుండి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత ఆయనదే. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. శాసనసభలో ఆయన ప్రసంగం అందరిని నవ్విస్తూ ఆద్యాంతం వినసొంపుగా సాగేది. ప్రసంగంలో తప్పులు ఎత్తి చూపడం అంటే అధికార పక్షానికి కూడా కష్టంగానే ఉండేది. శాసనసభలో అన్ని పార్టీల మన్ననలను పొందిన ఒకే ఒక గొప్ప నేత నర్రా రాఘవరెడ్డి. శాసనసభలో తీవ్రమైన విమర్శలు చేసిన సందర్భంలో కూడా పరుష పదజాలం వాడిన సందర్భాలు కనిపించవు. 1973లో బీబీనగర్-నడిగూడ రైలు మార్గం సాధనకు కృషి చేశారు. అంతేకాకుండా ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుకు గీత, చేనేత సంక్షేమానికి గ్రామ సేవకుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశారు. అనారోగ్యంతో 9 ఏప్రిల్ 2015న ఆయన మరణించారు. ఆదర్శ రాజకీయం చేసిన నర్రా రాఘవరెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం.



సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు మృతి

నవతెలంగాణ-మునగాల

మునగాల మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ గట్టు వెంకట రామయ్య సతీమణి గట్టు సుశీలమ్మ శనివారం మృతి చెందారు. ఆమె పార్థివ దేహంపై ఎర్రజెండా కప్పి పలువురు నాయకులు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, మాట్లాడుతూ సుశీలమ్మ అకాల మృతి బాధకరమన్నారు. ఆమె పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. ఆమె మృతి పార్టీ, ప్రజా సంఘాలకు తీరనిలోటని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, వేల్పుల వెంకన్న, సీపీఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదా, గ్రామశాఖ కార్యదర్శి జిల్లేపల్లి శ్రీనివాస్, నాయకులు మాతంగి వెంకన్న, మాతంగి పుల్లయ్య, నాగయ్య పాల్గొన్నారు.



చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

మానవత్వం చాటుకున్న డాక్టర్ రావూరి శివప్రసాద్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణంలోని వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ డాక్టర్ రావూరి శివప్రసాద్ చిన్నారి వైద్య కోసం శనివారం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. చక్రాల బొబ్బేష్ ప్రియాంక దంపతుల కూతురు మహంతి జన్మించిన మూడు నెలలకే గుండెకు రక్తం సరఫరా లోపం వల్ల అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ విషయమై తెలుసుకున్న కాచా వారిగూడెం గ్రామానికి చెందిన మహంతి తాత నరసింహారావు డాక్టర్ శివప్రసాద్‌ను అనారోగ్య విషయమై సంప్రదించాడు. ఆయన హైదరాబాదులోని కొండాపూర్ హాస్పిటల్‌కు మెరుగైన వైద్యం కోసం తీసుకెళ్లాలని సూచించాడు. అంతే కాకుండా మహంతి తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి బాగాలేదన్న విషయం డాక్టర్ శివప్రసాద్ తెలుసుకొని పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.

నిజాయతీగా పనిచేస్తేనే గుర్తింపు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నిజాయతీగా ప్రజల కోసం పనిచేసే వారికి పార్టీ గుర్తింపు ఉంటుందని నూతనంగా నియమితులైన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు ఏపూరి సతీష్ అన్నారు.శనివారం మండలంలోని పలు గ్రామా శాఖలు పార్టీ కార్యాలయంలో ఏపూరి సతీష్ ను సన్మానించారు. ఏఐసీసీ పీసీసీ సూచనల మేరకే జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఏపూరి సతీష్‌ను అధ్యక్షునిగా నియమించామన్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడారు.కాంగ్రెస్‌లోనే సామాజికన్యాయం ఉంటుందన్నారు.ఈ సందర్భంగా మండల ముఖ్య నాయకులు మాట్లాడారు.చలమల కృష్ణారెడ్డి మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తారన్నారు.అలాంటి వ్యక్తికి పార్టీ కార్యకర్తలు అండగా ఉండాలన్నారు.పార్టీలో ఉంటూనే కొంత మంది స్వార్థపరులు అతిమించి మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండీ అక్బర్‌అలీ,రాసమళ్ళయాదయ్య,చిలుకూరిఅంజయ్య,సిలివేరు నర్సింహ,మీనుగుగోపాల్,పూలమోని నర్సింహా,రాచకొండ రమేష్,జింకల మారయ్య,ఐతరాజు చంద్రయ్య,చాపల నర్సింహా, గాదరి శంకరయ్య,ఎర్ర వెంకటేష్, సుర్వి ముత్యాలు,మైలారం రాములు,రాచకొండ లింగస్వామి,ఐతగోని సుభాష్, గుజ్జ సత్తయ్య, సాయిలు, స్వామి ఐలయ్య,మాజీ సర్పంచ్ మానుపటి సతీష్, సర్వేల్ అధ్యక్షులు షబ్బీర్, సత్యనారాయణ, ,మహిళా నాయకులు సికిలమెట్ల జ్యోతి,అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,చెక్క నర్సింహ, పిట్టా కృష్ణ,ప్రవీణ్‌రెడ్డి,గజం సత్తయ్య,సురేష్,జక్కార్తి రాజు,సత్తయ్య,గుండెపంగ స్వామి, చింతకాలజంగయ్య,మైనార్టీ నాయకులు ముసాఖాన్,ముస్తఫ,జక్కలి శ్రీశైలం, ఏపూరి గోపాల్,శివయ్య,గుండమళ్ళ మల్లేష్,మహేశ్వరం విగ్నేష్ పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో దొంగతనం

నవతెలంగాణ-చౌటుప్పల్

తాళం వేసిన ఇంట్లో గుర్తుతెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని వలిగొండ రోడ్‌కు ఉన్న ఓ వెంచర్‌లో నూతనంగా నిర్మించిన ఇంట్లో చోరీ జరిగింది. ఇంటి యజమాని బొక్క యాదిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తీర్థ యాత్రలకు వెళ్ళారు.ఇది గమనించిన దుండగులు శుక్రవారం తెల్లవారుజామున ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి,బీరువాలో ఉన్న 4తులాల బంగారం,50తులాల వెండితో పాటు రూ.5వేలు చోరీ జరిగినట్లు తెలుస్తోంది.సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి డాగ్ స్క్వాడ్ తో పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు.

పత్తి ధర ఢమాల్...

- దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు
- ధర లేక ఇండ్ల ల్లోనే మగ్గుతున్న పత్తి
- బోరుమంటున్న రైతులు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



మధ్యతరగతి రైతులు నాలుగు నుండి ఎనిమిది ఎకరాలలో పత్తి పంట ని ఆలేరు పట్టణం పరిసర గ్రామాలలో సాగు చేశారు. పత్తి విత్తనాలకు , దున్నకానికి ట్రాక్టర్, పెస్టిసైడ్స్ ,వ్యవసాయ పనులకు కూలీలకు, కలుపు ఎరువులకు మొత్తం దాదాపు ఒక లక్ష రూపాయల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు ఖర్చు వచ్చింది. ఆరుగాలం కష్టపడిన రైతు కి ఎకరాకి ఆరు క్వింటాల నుండి 8,10 వరకు కూలీలతో పత్తి ఏరినప్పుడు దిగుబడి వచ్చింది. నిరుడు మాదిరిగా మార్కెట్లో కనీస మద్దతు ధర లేకపోవడంతో రైతులు పత్తి అమ్మకానికి పెట్టకుండా ఇంట్లోనే నిల్వ ఉంచారు . కొందరు రైతులు కిరాయి తీసుకొని సైతం గోదాంలలో పత్తిని నిల్వ ఉంచారు. నవంబర్ ,డిసెంబర్ నెలలో పత్తి కూలీలతో ఏర్పించడం జరిగింది. నవంబర్, డిసెంబర్ నెలలలో పత్తి క్వింటాలుకు మార్కెట్లో ధర 9,200 ఉన్నది. ప్రస్తుతం 7000 కు మద్దతు ధర పత్తికి పలుకుతుంది. పదివేల చొప్పున కనీస మద్దతు ధర క్వింటాలకు వచ్చినట్లయితేనే పెట్టుబడులు, కూలీల పైసలు ఎరువులు,విత్తనాలకు పైసలు ఏమైనా మిగులుబాటు వచ్చేది.ప్రస్తుత పరిస్థితి దీనికి పూర్తిగా విరుద్ధంగా ఉంది. పోయినేడు పత్తి పంటకు కనీస మద్దతు ధర, బహిరంగ మార్కెట్లో12 వేల రూపాయలు వరకు పలకడంతో,తిరిగి ఆ ధర రాకపోదాఅని వేచి చూడడం రైతుల వంతు అయింది. నెలల తరబడి పత్తి అమ్మక ఇంట్లోనే పెట్టుకోవడంతో ఇప్పుడు అసలకే మోసమైంది. అప్పుడే పత్తి అమ్మినట్లయితే కనీసం పెట్టుబడి మిగిలేది . ఇప్పుడు పత్తి అమ్మకానికి మద్దతు ధర లేదు మరోవైపు నిల్వ ఉంచిన పత్తి నెలల తరబడి రూమ్ లో వేయడం కారణంగా బరువు సైతం చాలావరకు తగ్గిపోయింది . ఇంట్లో ఉన్న పత్తి తో, ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులకు దురద, ఎలర్జీ, దద్దుర్లు , పెస్టిసైడ్ అధిక మొత్తంగా వాడిన కారణంగా వస్తుంది. కుటుంబ సభ్యుల అనారోగ్యం పాడిన పడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పత్తి రైతులను ఆదుకునేందుకు కనీసం మద్దతు ధర 12 వేల రూపాయలు ప్రకటించి పత్తి రైతులను ఆదుకుంటే నే, రైతులు ఆర్థికంగా సమస్యల నుండి బయటపడే అవకాశం ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి వెంటనే కలుగజేసుకొని రైతులను ఆదుకోవాలని పలువురు పత్తి సాగు చేసిన రైతులు వాపోతున్నారు.

ఆలేరు నియోజకవర్గం లో దాదాపు ఆలేరు 3000 ఎకరాలు, గుండాల 3000 , ఆత్మకూరు 2500, రాజపేట 3000,మోటకొండూర్ 3500 ఎకరాల వరకు రైతులు పత్తి పంటను సాగు చేశారు. కేంద్ర వ్యవసాయ శాఖ రవి సీజన్లో పత్తి విత్తుకోమని రైతులకు మరీ మరీ సూచనలు చేసింది. తీరా పెద్ద ఎత్తున రైతులు వ్యయ ప్రయాసాల కోర్చి పత్తి సాగు చేసి తీరా మార్కెట్లకు పత్తిని తీసుకు వచ్చాక కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్న అక్కసుతో కేంద్రం చేతులెత్తేసింది.పత్తి కొనుగోలు గురించి సీసీఐకి ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసేందుకు సంసిద్ధంగా ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిస్తూపత్తి రైతులను ఆగం చేస్తుంది. తెచ్చిన అప్పులకు మీత్తీలు ఒకవైపు రైతులను కుదేలు చేస్తున్నాయి.

దిగుబడి వచ్చినా... ధర లేదు

5 ఎకరాల పత్తి పంట సాగు చేసిన రైతులకు . ఎకరాకు దిగుబడి 9 క్వింటాళ్లు వచ్చింది. మొదటి పత్తి 9500 రూపాయల నుండి 10వేల వరకు బహిరంగ మార్కెట్లో అమ్మకాలు జరిగాయి. దేశవ్యాప్తంగా పత్తి దిగుబడి వచ్చింది. ఎగుమతులు లేకపోవడంతో మండల వ్యాప్తంగా పత్తి సాగు చేసిన రైతుల ఇండ్ల వద్దే ములుగుతుంది. ఇంట్లో ఉన్న పత్తి గింజలకి పురుగు వచ్చి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దీంతోపాటు దురద ,ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మార్కెట్లో పత్తికి సరైన ధర లేకపోవడం కారణంగా తప్పనిసరి పరిస్థితిలో రైతులు ఇంట్లోనే ఉంచుకోవాల్సి వచ్చింది. పత్తి పంట కోసం తెచ్చిన అప్పులు మీద పడుతున్నాయి. తిరిగి వ్యవసాయానికి కొత్త అప్పులు చేయాల్సి వస్తుంది. సీసీఐ , కేంద్ర ప్రభుత్వం క్వింటాలకు 12 వేల రూపాయల చొప్పున ప్రకటించి పత్తి సాగు చేసిన రైతులను ఆదుకోవాలి. ఆ రైతులు కుటుంబాలు వీధిన పడకుండా చూడాల్సిన బాధ్యతకేంద్ర ప్రభుత్వాని ది.

పత్తి ధర పెంచి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

రైతు వస్పరి నరసింహులు బహదూర్ పేట

సీసీఐ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని , పోయినాడు పత్తి ధర బాగుందని నాలుగు ఎకరాలలో పత్తి పంట సాగు చేశాను. ప్రారంభం 8000 నుండి 9000 వరకు ధర పలికింది. ఒక్కసారి పత్తిని అమ్ముదాం అనుకున్నా నా ఆశలు అడియాశలు అయ్యాయి. పత్తి ధర లేకపోవడంతోనే ఇంట్లోనే పండించిన పత్తి వేసుకున్నాను. పెస్టిసైడ్ వాడడం కారణంగా ఇంట్లో కుటుంబ సభ్యులకు దురద మంటలు పుడుతున్నాయి. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.

కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులను మోసం చేసింది

జూకంటి ఉప్పలయ్య

పత్తి రైతు ఆలేర్ పట్టణం

కేంద్ర ప్రభుత్వం ప్రతి పంట పండించమని సిసిఐ ద్వారా కొనుగోలు చేస్తామని పత్తి రైతులకు హామీ ఇచ్చి నేడు ఆ సంగతి మరిచింది. పత్తి పంటకు తెచ్చిన అప్పుల మీద పడుతున్నాయి. ఇంట్లో నిల్వ చేసిన పత్తి గింజలకి పురుగు వచ్చి తీరా అని నష్టం వాటిల్లుతుంది. జిల్లాలో పెద్ద ఎత్తున పత్తి పంట రైతులు సాగు చేశారు. వెంటనే కేంద్ర వ్యవసాయ శాఖ రైతుల వద్ద నుండి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం 09 ఏప్రిల్ 2023



గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు అభినందనలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ని శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు బింగి మహేష్ యాదవ్, సైదులు యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.



మెటల్ రోడ్డుకు రూ.5 లక్షలు మంజూరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని కొండపాక గూడెం నుండి టీ.వెల్లంల అడ్డరోడ్డు వరకు మెటల్ రోడ్డుకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఐదు లక్షల రూపాయలు తన సొంత నిధులతో మంజూరు చేస్తూ శనివారం గ్రామ సర్పంచ్ మల్లేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్యగౌడ్, ఉప సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



ధాన్యం రాకను అరికట్టాలి

- చెక్ పోస్టును పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇతర ప్రాంతాల నుండి వచ్చే ధాన్యం రాకను అరికట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆదేశించారు. శనివారం మండలంలోని ఆలగడప టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకను అరికట్టేందుకు సరిహద్దుల వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం నుండి మఠంపల్లి మీదుగా ధాన్యపు లారీలు వచ్చే అవకాశం ఉందని వాటిని రాకుండా అడ్డుకునేందుకు ఆలగడప వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖల అధికారుల సమన్వయంతో టీములను ఏర్పాటు చేశామని, బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్ కుమార్, రూరల్ ఎస్ఐ నర్సింహులు, సివిల్ సప్లై డీటీ రామకృష్ణారెడ్డి, సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ సింగ్, ఆర్ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పరిశీలించారు. పట్టణంలోని బాలిక ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, లిటిల్ ఫ్లవర్ హైస్కూలలో పరీక్షలను తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా పకడ్బందీగా జరుగుతున్నాయని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ అనిల్ కుమార్, బాలాజీ నాయక్, ఆర్ఐ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

మోడీకి తెలంగాణలో తిరిగే హక్కు లేదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కందాల ప్రమీల



నవతెలంగాణ-నకిరేకల్

ప్రధాని మోడీకి తెలంగాణలో తిరిగే హక్కు లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు కందాల ప్రమీల అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేడు మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ శనివారం నకిరేకల్ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన 9 ఏళ్లలో అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెంచారన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారాలను మోపి వారి నడ్డి విరిచే పరిస్థితి తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు కారు చౌకగా అమ్ముతూ కార్మికులను, కర్షకులను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చేసిన వాగ్దానాలను రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు వాటాలను కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా నిరాకరిస్తుందన్నారు. సింగరేణి లాంటి బొగ్గు గనులను ప్రవేటికరించడాన్ని సీపీఐ(ఎం) వ్యతిరేకిస్తుందన్నారు. మోదీ తొమ్మిదేళ్ల పాలన కాలం ప్రచార ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, పార్టీ సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాశరావు, యానాల కృష్ణారెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు ఒంటెపాక కృష్ణ, మర్రి బక్కయ్య, ఆదిమల్ల సుధీర్ పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : తెలంగాణపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వివక్షత చూపుతున్నదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విమర్శించారు. చిట్యాలలో శనివారం ప్రధాన మంత్రి మోడీ హైదరాబాద్ పర్యటనను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, పార్టీ మండల నాయకులు నారబోయ్న శ్రీనివాసులు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, రుద్రారపు పెద్దులు, కడగంచి నర్సింహ, చారి, రమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి రావడం సీపీఐ వ్యతిరేకిస్తు శనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ. సయ్యద్, సమితి సభ్యులు వలపట్ల వెంకన్న, అస్గర్, చోటు, శ్రీనివాసరాజు, బాబా, శ్రీను, తిరుపతయ్య, వెంకన్న, జానయ్య, కృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ : తెలంగాణ రాష్ట్రానికి అనేక మార్లు వాగ్దానాలు, హామీలను మరచిన మోడీ గో బ్యాక్ అంటూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం నిరసనతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బిజిలి లింగయ్య, ఎండీ. రహీం, నల్ల శీను, బూడిగ వెంకటేష్, కంభంపాటి ఆంజనేయులు, మనుపటి నరసింహ, నల్ల రామస్వామి, మద్దిమడుగు ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి : హామీలను విస్మరించిన మోడీ ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సీపీఐ (ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ గతంలో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నేటికి నెరవేర్చలేదని పేర్కొన్నారు. మోడీ గో బ్యాక్ అని తెలిపారు.

నూతన పాలకవర్గానికి గుత్తా సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

దామరచర్ల మండల కేంద్రంలోని గంగా భవాని గొర్రెల పెంపక దారుల సహకార సంఘం, యాదవ సంఘం నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పగిడి జీడయ్యయాదవ్, నూతన పాలకవర్గ సభ్యులందరినీ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు క్యాంప్ కార్యాలయంలో శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం యాదవుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గొర్రెల పెంపకదారుల సహకార సంఘం నూతన చైర్మెన్‌గా ఎన్నిక కాబడిన పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యాదవుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలను అందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కుందూరు వీరకోట్ రెడ్డి గారు, టిఆర్ఎస్ మండల నాయకులు పడిగా పాటి కోటిరెడ్డి గారు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎండి యూసుఫ్ జడ్పిటిసి ఆంగోతు లలిత హతీరాం నాయక్, దామరచర్ల ఎంపీటీసీలు సోమ సైదిరెడ్డి,బాల లక్ష్మీ సత్యనారాయణ, యాదవ సంఘం ఉపాధ్యక్షులు నన్నే బోయిన మల్లయ్య, యాదవ సంఘం కార్యదర్శి కానసాని సోమయ్య, యాదవ సంఘం డైరెక్టర్లుకుర్ర శివయ్య, కానసాని రామయ్య, పగిడి ఎల్లమ్మ, గడ్డం సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల నిర్వహణ

- కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 11న మహత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని గడియారం చౌరస్తాలో నిర్వహించనున్న జయంతి వేడుకలకు ప్రజాప్రతినిధులు, బీసీ, ఇతర కుల సంఘాల నాయకులు, ప్రముఖులు, జిల్లా అధికారులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గుత్తా సుఖేందర్‌రెడ్డిని కలిసిన రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-మిర్యాలగూడ

శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని ఆగ్రో ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వింజం రాజేంద్రప్రసాద్ కలిశారు. శనివారం ఓ కార్యక్రమానికి మిర్యాలగూడకు వచ్చిన గుత్తా సుఖేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆగ్రో ఫర్టిలైజర్స్ డీలర్స్‌ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరినట్లు వింజం రాజేంద్రప్రసాద్ తెలిపారు. దీనికి గుత్తా సుఖేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.



వీరేశ్వర్ మృతి పట్ల సంతాపం



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఖమ్మం పట్టణంలోని సంకల్ప మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ చైర్మెన్, మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ బండ్ల వీరేశ్వర్ (45) గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రయివేటు ఆస్పత్రిలో మృతి చెందారు. మృతదేహాన్ని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు స్వగృహంలో గోగువారిగూడెంలో సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, మార్కెట్ మాజీ చైర్మెన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ దాములూరి రంగారావు, మాజీ సర్పంచ్ బండ్ల మట్టయ్య తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

- పరీక్షాకేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్
- ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి


పదవ తరగతి పరీక్షలు మండల వ్యాప్తంగా ఐదు కేంద్రాల్లో శనివారం ప్రశాంతంగా జరిగాయి. 751 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 749 విద్యార్థులు హాజరైనట్టు మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నార్కట్‌పల్లి 200 మంది విద్యార్థులు ఎస్పీఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 230 మంది విద్యార్థులకుగాను 228 మంది, విద్యార్థులు హాజరయ్యారు. శ్రీ చైతన్య నార్కట్‌పల్లిలో 139, అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 82, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రాహ్మణ వెల్లంలలో 100 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.



పరీక్ష కేంద్రాల పరిశీలన

మండలంలో జరుగుతున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ ఖుష్బు గుప్త శనివారం స్థానిక తహసిల్దార్ పులి సైదులుగౌడ్‌తో కలిసి పరిశీలించారు. నార్కట్‌పల్లి పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీచేతన ఎస్పీఆర్ ఇంగ్లీష్ మీడియం, మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల కేంద్రాలను పరిశీలించారు. ఎలాంటి అవకతవకలకు పాల్పకుండా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా పూర్తి చేయాలని ఆమె సూచించారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా జెర్రిపోతుల భరత్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ నార్కట్‌పల్లి పట్టణ అధ్యక్షునిగా జేరి పోతుల భరత్‌ను నియమిస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్యగౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేయగా నియామక పత్రాన్ని భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జేరి పోతుల భరత్‌గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా భరత్‌గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నార్కట్‌పల్లి పట్టణ అధ్యక్షునిగా నియమించినందుకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ఆ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్యగౌడ్‌కు కృతజ్ఞత తెలిపారు.

నేడు సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం

నవతెలంగాణ- చిట్యాలటౌన్

హైదరాబాద్‌లో ఈ నెల 9న జరిపే ధర్నా, సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్టు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఉభయ పార్టీల జిల్లా, మండల కమిటీల సభ్యులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. నాంపల్లిలోని ఎగ్జిబీషన్ గ్రౌండ్‌లో జరిపే ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ జాతీయ కార్యదర్శి డీ.రాజా హాజరు కానున్నారని తెలిపారు. చారిత్రాత్మకంగా మొదటి సారి ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కలిసి జరిపే ఈ కార్యక్రమానికి మండల కమిటీల సభ్యులు హాజరై జయప్రధం చేయాలని కోరారు.

నేడు నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సభ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సభ నేడు ఉదయం 9 గంటలకు వట్టిమర్తి స్టేజ్ వద్ద జరుపనున్నట్టు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాఘవరెడ్డి విగ్రహం వద్ద జరిపే ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా, మండల నాయకులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

సమాజ హితానికి పుస్తకమే ఆధారం

- పుస్తక ప్రదర్శన శుభపరిణామం
- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సమాజ హితానికి పుస్తకమే ఆధారమని, పుస్తకం విజ్ఞానాన్ని, వికాసాన్ని, పెంపొందిస్తుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. నవతెలంగాణ బుక్ హౌస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ బంగ్లా ఎదురుగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మ జ్యోతిరావుపూలే, డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణ బుక్‌హౌస్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన, విక్రయాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పుస్తకం అమ్మ వంటిదని, యువత పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానంతో పాటు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందడానికి తోడ్పడుతుందన్నారు. పుస్తకాలలో ఉన్న సందేశాలను చదవాల్సిన బాధ్యత యువతరంపై ఉందని సమాజాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలంటే పుస్తకమే నాంది అని పేర్కొన్నారు. కాగా ఈ పుస్తక ప్రదర్శనను ఈనెల 13వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు నిర్వాహకులు రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, నవతెలంగాణ సిబ్బంది పుప్పాల మట్టయ్య, పుప్పాల పుష్పలత, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, బత్తుల ఉపేందర్, మహేశ్వరం రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



10న ఇండ్లు, స్థలాలకోసం కలెక్టరేట్ ముందు ధర్నా

నవతెలంగాణ-దేవరకొండ

రాష్ట్రంలోని పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రూ .600 వేతనం, ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 10వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొగ్గిళ్ళ వెంగళయ్య కోరారు. శనివారం స్థానిక పల్ల పర్వతరెడ్డి భవనంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి పథకానికి 200 రోజులు కూలీలకు పని కల్పించి రూ .600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు భూములు పంచాల్సిన ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేటర్ సంస్థలకు, వందల ఎకరాలను కేటాయిస్తూ ప్రభుత్వ భూములను వేలం వెయ్యడం ప్రజలు మోసం చేయడమేనన్నారు. దళిత బంధు పథకం ద్వారా దళితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కిన్నెర భారీములు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రల సమావేశాన్ని జయప్రదం చేయండి

- రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య

నవతెలంగాణ-మర్రిగూడ

హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర ఆరోగ్య మిత్రుల సమావేశానికి ఆరోగ్య మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగ్య మిత్రులకు క్యాడర్ మార్పు, కనీస వేతనం 28 వేల రూపాయలు, టీఏ, డీఏ సౌకర్యం, ఉద్యోగ భద్రత, విధి నిర్వహణలో మరణించిన వారికి 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



అస్జత్ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త మహమ్మద్ హకీమ్ కుమారుడు అస్జత్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం అస్జత్ మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న ఆయన వారి స్వగ్రామమైన మర్రిగూడకు వెళ్లి తక్షణ సహాయం కింద వారి కుటుంబ సభ్యులకు 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు తోటకూరి శంకర్, సర్పంచ్ నల్ల యాదయ్య, రైతు బంధు కన్వీనర్ రామకృష్ణ, దామెర బీమనపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు, బ్యాంక్ చైర్మెన్ పందుల యాదయ్య, మండల ఉపాధ్యక్షుడు పందులు రాములుగౌడ్, కొలుకులపల్లి యాదయ్య, మారగొని వెంకట్, దేవేందర్, భాస్కర్, పందుల కృష్ణ, రాపోలు యాదగిరి, అంబాల్ల రవిగౌడ్, దినేష్, తదితరులు ఉన్నారు.



విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీజేపీ రాష్ట్రంలో విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతుందని కాంగ్రెస్ మండల నాయకులు నారాయణ, ప్రవీణ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ నాయకులు కావాలనే టెన్త్ పేపరు లీక్ చేశారని, విద్యార్థులు భవిష్యత్‌ను లెక్కచేయకుండా నాయకులు రాష్ట్రంలో ఆందోళనకర వాతావరణం సృష్టించి నీచపు రాజకీయాలకు తెర తీస్తున్నారన్నారు. పేపరు లీకేజీ వ్యవహారంలో ఎవరు ఉన్నా నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఆలయాన్ని సందర్శించిన అర్థగణాంకశాఖ డైరెక్టర్ దయానందం

నవతెలంగాణ-అర్వపల్లి

తెలంగాణ అర్థగణాంక శాఖ డైరెక్టర్ జి.దయానందం మండలకేంద్రంలోని శ్రీ యోగానందలక్ష్మీనర్సింహాస్వామి ఆలయాన్ని శనివారం సందర్శించారు.ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.వారి వెంట డిప్యూటీ డైరెక్టర్ డి.శివ కుమార్,సూర్యాపేట ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ రమణ,కిషన్‌బీ, లింగయ్య, ఆలయ అర్చకుల ఆనందఅయ్యగారు ఉన్నారు.





మోడీ గో బ్యాక్

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలను అమలు పరచని మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలతో సీపీఐ(ఎం),సీపీఐ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయా పార్టీల మండలకార్యదర్శులు కందాల శంకర్‌రెడ్డి,తొట్ల ప్రభాకర్ మాట్లాడుతూ విభజన చట్టంలో భాగంగా హామీలైన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రైవేట్ చేస్తూ కార్పొరేట్ శక్తులకు, అప్పగిస్తూ బొగ్గు గనులను ప్రైవేట్‌పరం చేయడానికి కుట్రపన్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, కందాలకృష్ణారెడ్డి, ఎర్ర ఉప్పల్‌రెడ్డి,బాణాల విజయరెడ్డి,జటంగి లింగయ్య, పులిసరి వెంకటముత్యం,బోనగిరి లింగయ్య, తొట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



న్యాక్ సెంటర్ యువతకు సువర్ణ అవకాశం

- సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-సూర్యాపేట

ఇంజనీర్ విద్యార్థులు, యువత తమ వృత్తి నైపుణ్యాన్ని పొందించుకునేందుకు జిల్లాకేంద్రంలో జాతీయ భవన నిర్మాణ మెలకువల నైపుణ్య శిక్షణాకేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని పట్టణానికి చెందిన పలువురు సివిల్ ఇంజనీర్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంలో 10 కోట్ల రూపాయలతో భవన నిర్మాణ మెళకువల నైపుణ్య శిక్షణాకేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించి వారు మాట్లాడారు. ఇంజనీర్ పూర్తి చేసిన విద్యార్థులు భవన నిర్మాణ మెళకువల నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు పూణే, బొంబాయి, ఢిల్లీ వంటి ప్రాంతాలకు వెళ్లే వారన్నారు.అక్కడ శిక్షణ తీసుకోవడం ఖర్చుతో కూడుకున్న పని అని ఇది తల్లిదండ్రులకు ఎంతో భారంగా ఉండేదన్నారు.అక్కడ శిక్షణ తీసుకున్న అనంతరం తాము సివిల్ ఇంజనీర్లుగా గుర్తించబడతామని అలాంటి కేంద్రాన్ని సూర్యాపేటలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు.శిక్షణా కేంద్రాన్ని సూర్యాపేటలో ఏర్పాటుచేసిన మంత్రి జగదీశ్‌రెడ్డికి సివిల్ ఇంజనీర్ విద్యార్థులతో పాటు యువత రుణపడి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు రేగటి భార్గవ్, సాయికుమార్, మధుసూదన్‌రెడ్డి, ప్రశాంత్, హరీష్, ఉదయ్, ఆల్తాఫ్, గాంధీ, పవన్, సుప్రజ, మాణిక్య తదితరులు పాల్గొన్నారు.

సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్

నవతెలంగాణ-సూర్యాపేట

క్రీస్తు ప్రపంచ మానవాళి కోసం సిలువలో ప్రాణం విడిచి తిరిగి మృత్యుంజయుడై లేచి సమాజ ఐక్యతను తెలియజెప్పడని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ డాక్టర్ ఎం. ప్రభుదాస్ అన్నారు. శనివారం స్థానిక సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో చర్చి నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా రన్ ఫర్ జీసస్ కార్యాక్రమం నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యాక్రమంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ అధ్యక్షుడు హుబాట్ రాజన్, సెక్రెటరీ వి.డానియల్, కోశాధికారి పి.జాపనియా, చర్చి క్వాయర్ డైరెక్టర్ బి.ఎలీజర్, కమిటీ సభ్యులు, డినమినేషన్ చర్చ్ పాస్టర్స్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరానికి ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోవిద్యుత్ అంతరాయం కు ప్రజలు సహకరించాలని మండల విద్యుత్ ఏఈ శ్రీకాంత్ శనివారం అన్నారు.సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అర్వపల్లి జాజిరెడ్డిగూడెం కాసర్లపాడు పర్సాయిపల్లి తుంగగూడెం సీతారాంపురం బొల్లంపల్లి రామన్నగూడెం కొత్తగూడెం గ్రామంలో విద్యుత్ తరాయం ఏర్పడుతుందని అందుకు మండల ప్రజలు సహకరించాలన్నారు.



బలగం సినిమా నటీనటులకు ఆత్మీయ స్వాగతం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి చౌరస్తాలో శనివారం సాయంత్రం బలగం సినిమా నటీనటులు సింగర్స్ మొగిలయ్య కొమరమ్మ, సందడికి తెలంగాణ సాంస్కృతిక సారధి గాయకులు పాలకుర్తి శ్రీకాంత్‌గౌడ్ స్వాగతం పలికారు.దేశగాని శ్రీనివాస్, పీఏసీఎస్‌డైరెక్టర్ కృష్ణ నాయక్, మోడీపు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణం

నవతెలంగాణ-సూర్యాపేట

శ్రీశ్రీశ్రీ ఉండ్రుగొండ లక్ష్మి నర్సింహాస్వామి దేవాలయంలో శనివారం రోజున చైత్రమాస స్వాతి నక్షత్ర సందర్భంగా శ్రీ భూదేవి సమేత లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణమహోత్సవం అత్యంత వైభవంగా శ్రీమాన్ ఆరుట్ల రవికుమారాచార్యులు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.భక్తులు అధికసంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.



విభజన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-మునగాల

తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను వెంటనే అమలు చేయలని డిమాండ్ చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి



హుజూర్‌నగర్‌లో...



మునగాలలో..

శ్రీరాములు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రనికి ఇచ్చిన విభజన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు ఎస్‌కే.సైదా, బచ్చలకూర స్వరాజ్యం, పార్టీ శాఖ కార్యదర్శి జిల్లేపల్లి శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, నాగయ్య, పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్ : రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని ప్రధాని మోడీకి రాష్ట్రానికి వచ్చే అర్హత లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. శనివారం హుజూర్ నగర్‌లో మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ మోడీ గో బ్యాక్ అని నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ



మేళ్ళచెర్వులో...

సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, మండల కార్యదర్శి పోసనబోయిన, హుస్సేన్, టౌన్ కార్యవర్గ సభ్యులు శీలం శ్రీను, తుమ్మకొమ్ము యోనా, జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల మురళి, టౌన్ నాయకులు పాశం వెంకట్ నారాయణ, తురక వీరయ్య, శీలం సాంబయ్య, రేపాకుల వీరస్వామి, పాశంవీరబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మేళ్ళచెర్వు : రాష్ట్ర విభజన హామీలు అమలుచేయని మోడీ రాష్ట్రానికి వచ్చిన ప్రధానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మోడీ గో బ్యాక్ అని నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు.

కోదాడరూరల్ : హైదరాబాదులో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించడానికి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎదురుగా జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా



కోదాడలో...

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, పట్టణ కార్యదర్శి ఎం. ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెల్ది పద్మావతి, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయికుమార్, ఏసోబు, వెంకన్న, రాంబాబు, ఉపేందర్, వీరబాబు, సత్తిరెడ్డి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : సీపీఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బీజేపీ హటావో దేశ్‌కి బచావోలో భాగంగా శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎల్లవేళలా రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, జాతీయ మహిళా సమాఖ్య కార్యదర్శి దేవారం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, దంతగాని సత్యనారాయణ, జక్కుల రమేష్, ఎల్లావుల రమేష్, జక్కుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..

ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ధాన్యం కొనుగోలు రైతులను ఇబ్బంది పెట్టొద్దని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైస్ మిల్లర్స్, రైతులతో ఎమ్మెల్యే మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంతగాని లక్ష్మమ్మ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తరుగుదల పేరుతో కొనుగోలు చేసే సందర్భంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు అన్నారు. నిబద్ధతగా కొనుగోలు చేయాలని చెప్పారు. గ్రేడ్ల పేరుతో ధాన్యం కొనుగోలు వ్యత్యాసం చూపించవద్దన్నారు. రైతులు తొందరపడి కోసి అమ్ముకో వద్దని తెలిపారు. రైతుల సమస్యను ఈ సందర్భంగా వివరించారు. రైతులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. రైస్ మిల్లర్స్ కూడా సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, తహసిల్దార్ జయశ్రీ, సీఐ రామలింగారెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు



పోలిశెట్టి నరసింహారావు మిల్లర్స్ గజ్జి ప్రభాకర్, గెల్లి అప్పారావు, సింగిరికొండ శ్రీనివాస్, కుకడపు కోటేశ్వరరావు, మట్టపల్లి వెంకటనారాయణ, ఓరుగంటి నాగేశ్వరరావు, కుక్కడపు అనిల్, దొంగరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'టెన్త్' పరీక్షలో అంత సూచిరాతలే



నవతెలంగాణ-చివ్వెంల

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షను పకడ్బందీగా నిర్వహించకుండా గాలికి వదిలేసిన అధికారులు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగు రోజులుగా 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే.. పరీక్ష కేంద్రంలోని పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఇన్విజిలెటర్లు, అధికారుల సహకారంతో పరీక్ష కేంద్రం అంతా చూసి రాతలు, చిట్టీలపర్వం కొనసాగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోతు వినోద్‌కుమార్ విమర్శించారు.శనివారం ఆయన మాట్లాడుతూ కొంతమంది యువకులు గోడలు దూకి మరీ పరీక్షాకేంద్రంలోపలికి వెళ్లి కిటికీలలో నుంచి విద్యార్థులకు చిట్టీలు సైతం అందిస్తున్నారన్నారు. మొదటి పరీక్ష నుండి ఇలాగే కొనసాగుతున్నా అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు.దీంతో ప్రతిభ ఉన్న విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి పరీక్షాకేంద్రాన్ని సందర్శించాలని కోరారు.పరీక్షాకేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌గా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయాలని కోరారు.

10న పెన్షనర్ల నిరసన దీక్ష

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రభుత్వ పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 10న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఆఫీసు వద్ద జరిగే నిరసన దీక్షను జయప్రదం చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు జి. సుదర్శన్‌రావు, కార్యదర్శి బి.నర్సయ్య కోరారు.శనివారం పట్టణంలో నిర్వహించిన ఆ సంఘం కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు.నగదు రహిత వైద్యం అన్ని కార్పొరేట్ హాస్పిటల్‌లో అందించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఆర్‌లను వెంటనే మంజూరు చేయాలనికోరారు.ప్రతినెలా మొదటి తేదీనే పెన్షన్లు వేయాలన్నారు. పెన్షన్ కమ్యూటేషన్ 15 నుండి 12 ఏండ్లకు తగ్గించాలని కోరారు.అడిషనల్ క్వాంటం 65 ఏండ్లకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ మందడి పద్మారెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ మద్దూరిరాములు, ఉపాధ్యక్షులు వంగాల నర్సయ్య, జిల్లా కౌన్సిలర్లు కాకి వెంకట్‌రెడ్డి, కందుకూరి కృష్ణమాచారి, ప్రచార కార్యదర్శి జయపాల్‌రెడ్డి, ఎం.వెంకటయ్య, కె.దామోదరాచారి, కె.రాంరెడ్డి, సీహెచ్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



అక్రమ అరెస్టులను ఖండించండి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీపై సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించి, నిరుద్యోగులకు న్యాయం చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మంత్రి ఇంటి ముందు ధర్నాకు వెళుతుంటే పోలీసులు మధ్యలోనే అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఆపార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లిశివకుమార్ మాట్లాడుతూ అక్రమఅరెస్టులను ప్రతిఒక్కరూ ఖండించాలన్నారు. కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రతి ఒక్కరికి ఉద్యోగం వస్తుందని యువత ఎన్నో కలలుగన్నదన్నారు.అలాంటిది 9 ఏండ్ల తర్వాత గ్రూప్-1 నోటిఫికేషన్ వస్తే కొంతమందికైనా ఉద్యోగాలు వస్తాయని యువత సంతోషంగా గ్రూప్ వన్ ప్రిలిమినరీ రాసి 25 వేల మంది క్వాలిఫై అయ్యారన్నారు.అరెస్టయిన వారిలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుకు, జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, జయమ్మ ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ, ప్రజాపంథా పట్టణ కార్యదర్శి గులాం, సంతోషి, పీడీఎస్‌యూ నాయకులు పుల్లూరు సింహాద్రి, పీవైఎల్ జిల్లా నాయకులు గోగుల వీరబాబు వాజీదు, నగేష్ తదితరులు ఉన్నారు.





నిరుపేదలసంఘం దీక్షకు విపక్ష రాష్ట్ర స్థాయి నాయకుల సంఘీభావం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంకేంద్రంలో నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో 40వ రోజు దీక్షలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్, బహుజన్ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే.పర్వతాలు, మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు,సీపీఎంఎల్ రాష్ట్ర రాంచంద్ర వర్గం నకిరేకంటి చిట్టిబాబు, బహుజన్ సమాజ్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేశగాని సాంబశివగౌడ్, పొలిటికల్ జిల్లా కార్యదర్శి బత్తుల వెంకన్న, ఎల్‌హెచ్‌పీఎస్ బాలోతు భాను నాయక్ , బహుజన్ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి చామకూరినర్సయ్య, కాంగ్రెస్ 11 వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాష్, సీపీఐ నాయకులు ధనుంజయనాయుడు,బీజేపీ నాయకులు రామ్మూర్తి, టీడీపీ నాయకులు ఇంజమూరి వెంకటయ్య అతిథులుగా పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపి, ప్రభుత్వం గురించి చేస్తున్న నిర్లక్ష్యం గురించి మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిరుపేదల సంఘం నాయకులు వాస పల్లయ్య, సయ్యద్‌హుస్సేన్, వాసకర్నాకర్, ఎస్‌కె.మాలాంబి, కొప్పుల లచ్చమ్మ, తాళ్లూరు దుర్గమ్మ,రెడ్డిపల్లికోటమ్మ, సహనాజ్బి ఖతేజ,మారెమ్మ సైదమ్మ, బుచ్చమ్మ, సోమమ్మ, నాగమణి, పద్మ తదితర మహిళలు పాల్గొన్నారు.



గౌడల సమస్యలపై కలిసి పోరాటం చేయాలి

నవతెలంగాణ- నూతనకల్


గౌడుల సమస్యలపై గౌడ సంఘం సభ్యులు కలిసి వారి హక్కులను సాధించుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యేలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాదులో రాష్ట్ర ఆఫీస్‌లో సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.జనాభా ప్రకారం రాష్ట్రంలో బీసీలు అధికశాతంలో ఉండగా పదవులు మాత్రం రాకపోవడం బాధాకరమన్నారు.ఇకనైనా బీసీలు ఏకతాటిపై రావాలని రాజకీయంగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిత్తాలూరినారాయణగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగాని శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్, ప్రధానకార్యదర్శి చిత్తలూరి విజయ్‌కుమార్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి తాడూరి సైదులుగౌడ్, జిల్లా కార్యదర్శి కారింగుల శ్రీనివాస్‌గౌడ్,మండలఅధ్యక్షులు జలగం మల్లేష్‌గౌడ్, మడ్డిమహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఐలాపురం గ్రామంలో బలగం సినిమా ప్రదర్శన

నవతెలంగాణ-చివ్వెంల

ప్రస్తుతం సమాజంలో బంధుత్వాలను మరిచి అన్నదమ్ముల ఆప్యాయతలను మరచి భూముల కోసం ఆస్తుల కోసం అన్నదమ్ముల మధ్య పచ్చి గడ్డి వేస్తే పగ్గుమంటున్న రోజులు ఇవి. ఇలాంటి రోజుల్లో హాస్యనటుడు వేణు దర్శకత్వంలో విడుదలైన బలగం సినిమాను మండలంలోని ఐలాపురం గ్రామంలో బొడ్రాయి వద్ద శనివారం ప్రదర్శించారు.గ్రామస్తులతో కలిసి సర్పంచ్ బోడపట్ల సునీత శ్రీను వీక్షించి మాట్లాడుతూ చిన్నచిన్న స్వార్థాలతో ద్వేషాలతో దూరమవుతున్న బంధాలకు బలగం సినిమా కనువిప్పు కలిగిస్తుందన్నారు.పల్లెల్లో ప్రతి గడపను తాకేలా నిజమైన సంఘటనలను కళ్లకు కట్టేలా చూపించారన్నారు.మానవ సంబంధాలను పెంచేలా ఉన్న సినిమాను చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరూ కన్నీరు పెట్టుకొని భావోద్వేగాలను పంచుకున్నారు.



పశుగ్రాస జొన్నలు పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పారుపల్లిలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకారసంఘంలో ఉత్పత్తిదారులకు మదర్ డెయిరీ నుండి వచ్చిన పశుగ్రాస జొన్నలను చైర్మెన్ కాలే నర్సింహులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలను సద్వినియోగం చేసుకొని పంట వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కొజ్జిగ ఉప్పలయ్య, కందుకూరి గాలయ్య, జూకంటి వీరయ్య, తాడూరి రవి, బీరప్ప, ఆంజనేయులు, మహిపాల్ పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బోయిని వీరయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు బోయిని సత్తయ్య సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఎస్సై రాఘవేందర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసాలమర్రి సర్పంచ్ పోగులఆంజనేయులు, బీఆర్ఎస్ మండలఅధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, గుండెబోయిన రమేష్, బలరాం,బండారియాదగిరి, అరిగే మైపాల్ మోతీరాం, ఆకుల భాస్కర్,బోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.



జ్యోతిరావుఫూలే జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పూర్ణచందర్ రాజు

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం

మహాత్మాజ్యోతిరావుఫూలే 197వ జయంతిని రాష్ట్రంలో నిర్వహించే ఉత్సవాలకు కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.జ్యోతిరావు ఫూలే ఉత్సవాల కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మండలకేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్‌రాజును నియమించారని రాష్ట్ర ప్రభుత్వ వెనుకబడిన తరగతుల మంత్రిత్వ శాఖ ద్వారా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పూర్ణచందర్ రాజు నియామకం పట్ల గ్రామస్తులు, మండల ప్రజలు, వివిధ రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.





మోడీ పర్యటనను నిరసిస్తూ సీపీఐ(ఎం) నిరసన

నవతెలంగాణ-వలిగొండ

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తూ, నిర్లక్ష్యం చేస్తూ, వివక్షను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగిస్వామి లు విమర్శించారు.మండలకేంద్రంలో శనివారం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోడీ తెలంగాణకు రావడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,పట్టణ సహాయ కార్యదర్శి ధ్యా నబోయిన యాదగిరి, నాయకులు నారి రామస్వామి,వేముల లక్ష్మయ్య, వేముల నాగరాజు,వడ్డేమాని మధు,అలకుంట్ల నర్సింహ, తందారుపల్లి గోపాల్,తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిలో..

భువనగిరి :ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ పర్యటనకు వస్తున్న సందర్భంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ పిలుపులో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.విభజన హామీలను అమలు చేయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గో బ్యాక్ విభజన హామీలు అమలుపరిచిన తర్వాతనే తెలంగాణ పర్యటనకు రావాలి అనే నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, భువనగిరి మండల సహాయకార్యదర్శి గుండ్ల లక్ష్మయ్య, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సివిల్ సప్లై హమాలీ నాయకులు ముదిగొండ బసవయ్య, చొప్పరి సత్తయ్య, జహంగీర్, దండు శాంతమ్మ పాల్గొన్నారు.



బీబీనగర్‌లో...



వలిగొండలో...



యాదగిరిగుట్టలో..

బీబీనగర్ :తెలంగాణ రాష్ట్రానికి పేద సందర్భాల్లో వాగ్దానాలు హామీలను ఇచ్చిన మోడీ వాటిని నెరవేర్చడంలో విఫలమైనందున సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని బ్రాహ్మణపల్లి కూడలి వద్ద నిరసన కార్యక్రమాన్ని మండల కార్యదర్శి బండారు శ్రీరాములు ఆధ్వర్యంలో చేపట్టారు.మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎల్లారెడ్డి, జంగయ్య, శ్రీశైలం, అంకమ్మ, పార్వతి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ :ప్రధాని మోడీ హైదరాబాదు పర్యటనకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) యాదగిరిగుట్ట మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని పెద్దకందుకూరులో మోడీ పర్యటన నిరసనగా ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు మాట్లాడుతూ తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు వాటాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరాకరిస్తూ నిర్లక్ష్యం చేస్తుందని వివక్షను ప్రదర్శిస్తూ తెలంగాణకు అన్యాయం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి సర్పంచ్ భీమగాని రాములు, కార్యదర్శి కల్లే స్వామి, జోగు శ్రీనివాస్, జోగి యాదగిరి, సంపత్, పత్తి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే ఉన్నతలక్ష్యాలు సాధించొచ్చు

- రాష్ట్ర దేవాదాయశాఖ లీగల్ అధికారి అయిల కొమురయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అంకితభావంతో ప్రతి వ్యక్తి పని చేస్తే ఉన్నతలక్ష్యాలను సాధించొచ్చని రాష్ట్ర దేవాదాయ శాఖ లీగల్ అధికారి ఐల కొమురయ్య అన్నారు. మండలకేంద్రంలో శనివారం ఆయన్ను ప్రేమ సేవాసదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి,పట్టుదల ఉంటే విజయం సునాయాసమన్నారు.సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రేమ సేవాసదనం డైరెక్టర్ మహ్మద్‌ఖుర్షీద్‌పాషా, ఆలేరు, బొందుగుల మాజీ సర్పంచులు ఆకవరం మోహనరావు, జూలుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, చింతకింది వెంకటేశ్వర్లు,చొప్పదండి పూర్ణచందర్,సంతోష్, జగదీశ్వర్,పరుశరాములు,పార్థసారథి, శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.



నష్టపోయిన పంటపొలాల పరిశీలన

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని బొందుగుల గ్రామంలో ఇటీవల కురిసిన వడగళ్ల వర్షానికి నష్టపోయిన రైతుల పంట పొలాలను,మామిడి తోటలను శనివారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం ఇస్తామని భరోసా ఇచ్చారు.ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఇటీవల నిజమాబాద్ జిల్లాలో రైతులకు ఇచ్చిన తరహాలోనే ఇక్కడ రైతుల కూడా అందరికీ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ విస్తరణ అధికారులు వచ్చి పరిశీలించి ప్రతి ఒక్కరి పంట పొలాలను నివేదిక తయారు చేస్తారని తెలిపారు.ప్రతి ఒక్క రైతు ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ భూమి పాసుపుస్తకాలు వ్యవసాయ అధికారులకు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఈఓ మాధవి, ఏఈఓ ప్రణీత, సర్పంచులఫోరంమండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ రాపోలు కవితా తిరుపతిరెడ్డి, విజిలెన్స్ కమిటీ మెంబర్ సంధిలా భాస్కర్‌గౌడ్, మర్ల నాగరాజు,పల్లె సంతోష్‌గౌడ్,బి.సిద్దులు,మోత్కుపల్లి నవీన్, మేక వెంకటేశ్వరరెడ్డి, జానకిరాములు,శంకర్,బల్ల నర్సయ్య హబీద్ పాల్గొన్నారు.



ఐలయ్యకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన మాజీ పాల సెంటర్ చైర్మెన్ గాజుల దశరథ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యను శనివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంజయ్య, గణేష్, భిక్షపతి పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం యువత ముందుకు రావాలి

నవతెలంగాణ-రామన్నపేట

భాతరదేశంలో మతోన్మాద ప్రమాదం మితిమీరి, భారత రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తుందని, నేడు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం యువత ముందుండి పోరాడాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్ అన్నారు.శనివారంమండలంలోని నీర్నెముల గ్రామంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 13న జిల్లాకేంద్రంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే భారత రాజ్యాంగ పరిరక్షణ బైక్ ర్యాలీనీ జయప్రదం వారు కోరారు. తెలంగాణరాష్ట్రంలో మతోన్మాద భావాజలం రోజురోజుకు పెరిగిపోతూ ఐక్యమత్యంగా కలిసి ఉన్న మనుషుల మధ్య కులాల పేరుతో, మతాల పేరుతో వైషమ్యాలు పెంచి అల్లర్లకు దారి తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహా నీయులు బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు ఫూలే ఆశయాలను చెప్పకుండా, వారి త్యాగాలను మరుగున పెట్టి హిందుత్వ ఎజండాను ముందుకు తీసుకురావాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో మహనీయుల జయంతులను పురస్కరించుకుని ఏప్రిల్ 13న యాదాద్రి జిల్లాకేంద్రంలో జరిగే బైక్‌ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఏభూషి రవి, బోయినిరామచంద్రం, పాల్వాయి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సబ్బండవర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-తుర్కపల్లి

సబ్బండవర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య తెలిపారు.మండలంలో మూడవ రోజు కొనసాగుతున్న కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మాధపూర్ గ్రామంలో తీన్మార్ మల్లన్న కుటుంబాన్ని కలిశారు.అనంతరం ఇస్త్రీ చేస్తూ,శేవింగ్ చేస్తూ,దర్జీ బట్టలు కుడుతూ, దోశలు,వేస్తూ వినూత్నరీతిలో యాత్ర కొనసాగించారు.ఈరకంగా ప్రజలకు ఈ ప్రభుత్వం చేస్తున్న మోసాలను తెలిపారు.ఈ ఎన్నికల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య గెలుపు ఖాయమని ప్రజలు హామీఇస్తున్నారు.ప్రజలకు మంచి చేసే నాయకుడు కావాలని ప్రజలు కోరుతున్నారు.అలాంటి నాయకుడు నియోజకవర్గంలో బీర్ల అయిలయ్య ఉన్నాడని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.మాధపూర్,కేవ్లాతండా, చిన్నలక్ష్మాపూర్, నాగాయపల్లి గ్రామాల వరకు మూడవరోజు యాత్ర కొనసాగింది.యాత్రలో భాగంగా కేవ్లాతండాలో బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు.ఈయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు ధనావత్‌శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌నాయక్,ఎంపీటీసీలు ప్రతిభా రాజేష్‌నాయక్,మోహన్ బాబునాయక్, సర్పంచులు బిచ్చునాయక్ బాబునాయక్, మండల బీసీ సెల్ నాయకులు వెంకటేష్‌గౌడ్,ఎస్సీ సెల్ నాయకులు రఘు,వివిధ మండల పార్టీ అధ్యక్షులు నాయకులు రాజారాంనాయక్, పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు నారాయణరెడ్డి, సముద్రాల వెంకటేష్,గడ్డమీద నిఖిల్‌గౌడ్ పాల్గొన్నారు.

మహాత్మాజ్యోతిరావుఫూలే జయంతి ఉత్సవకమిటీ రాష్ట్ర వైస్‌చైర్మెన్‌గా పల్లగొర్ల

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహాత్మాజ్యోతిరావుఫూలే జయంతి ఉత్సవ కమిటీ వైస్‌చైర్మెన్‌గా పల్లగొర్ల మోదీరాందేవ్‌ను నియమిస్తూ ప్రభుత్వం శనివారం జీవో జారీ చేసిందన్నారు.ఈ సందర్భంగా మోదీ రాందేవ్ మాట్లాడుతూ గత మహనీయుని కమిటీలో చోటుదక్కడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.15 ఏండ్లుగా విద్యార్థుల కోసం తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసినందుకుగాను గుర్తించి వైస్‌చైర్మెన్‌గా బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వానికి,ఎంపీ ఆర్.కృష్ణన్నకు, బీసీ శాఖమంత్రి గంగుల కమలాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బీసీ భవన్‌లో ఎంపీ ఆర్.కృష్ణయ్య చైర్మెన్‌ను, వైస్‌చైర్మెన్‌ను ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో బీసీ ఫ్రంట్ చైర్మెన్ గొరిగె మల్లేశ్‌యాదవ్, బీసీ సంఘం కన్వీనర్ లాల్‌కృష్ణ, పూలే కమిటీ చైర్మెన్, బీసీ విద్యార్థి సంఘం విద్యార్థిసంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లేపల్లి అంజి, బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్, శ్రీకాంత్, బాలయ్య పాల్గొన్నారు.



జ్యోతిరావుఫూలే ఉత్సవ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-రాజపేట

సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావుఫూలే 197వ జయంతి సందర్భంగా ఈనెల 11న రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే జ్యోతిరావుఫూలే జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బీసీ ఉద్యమకారుడు జూకంటి ప్రవీణ్‌కుమార్‌ను నియమిస్తూ శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పూలే కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమితులైన జూకంటి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా బీసీ ఉద్యమంతో మమేకమై విద్యార్థి సంఘం నేతగా, బీసీ సంక్షేమ సంఘం నేతగా బీసీల హక్కుల కోసం రాజీ లేకుండా ఉద్యమిస్తున్నానన్నారు.తన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవాల కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.పూలే ఆలోచన విధానాలు, భావజాల వ్యాప్తి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.ప్రవీణ్‌కుమార్ నియామకం పట్ల బీసీ సమాజం, బహుజన సమాజం, అఖిలపక్ష ప్రజా సంఘాలు వర్షం వ్యక్తం చేశాయి.



మున్సిపల్ చైర్మెన్ శంకరయ్యను పరామర్శించిన సిబ్బంది

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా, హైదరాబాద్ పీర్జాదిగూడలోని శ్రీకర హాస్పటల్లో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆలేరు ఆలేరు పురపాలక సిబ్బంది శనివారం వస్పరి శంకరయ్యను పిర్జాదిగూడలోని తన నివాసంకి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో పురపాలక సిబ్బంది స్వామి, పోరెడ్డి ప్రసాద్, ఎం డీ జైనోద్దీన్, బాలకుమార్, రమేష్,రవి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



వైకుంఠధామం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించు ప్రజాదర్బార్‌లో శనివారం 10, 11 ,12 వార్డు ప్రజల సౌకర్యార్థం ఎస్సీ కాలనీ సమీపంలోని ప్రభుత్వభూమి, పర్రె కాలువ వద్ద వైకుంఠధామం నిర్మించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు.కొన్ని సంవత్సరాలుగా పర్రె కాలువ వద్ద చనిపోయిన వారి దహన సంస్కారాలు నిర్వహించ బడుతున్నాయని, సౌకర్యాలు లేవని, తగిన నిధులు కేటాయించి వైకుంఠధామం నిర్మించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు ఎగిడి లక్ష్మణ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, శ్రీశైలం, శ్రీనివాస్, జమాల్ ఉన్నారు.



ప్రజల ఆరోగ్యాలు కాపాడిన మున్సిపల్ కార్మికుడు అంజయ్య

నవతెలంగాణ-భువనగిరి

పురపాలక సంఘంలో 25 ఏండ్ల నుండి అవుట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తూ ప్రాణం పోతదని తెలిసి కూడా అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పారిశుధ్య పనులలో నిమగ్నమైన దొడ్డిఅంజయ్య సేవలు మరువలేనివి మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్‌టీయూసీ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ లు కొనియాడారు. శనివారం అంజయ్య మృతదేహానికి నివాళులర్పించి మాట్లాడారు.ప్రతిరోజు పారిశుధ్యం పనులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పనిచేశారన్నారు. నిన్న మధ్యాహ్నం వరకు పారిశుధ్యపనులలో నిమగ్నమై ప్రాణాలు కోల్పోయిన అంజయ్య కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు కూరెళ్ల యాదగిరి, కాకునూరిరాములు,సంతోష్, సుధాకర్, నరేందర్ పాల్గొన్నారు.



పాడి రైతులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో హెరిటేజ్ డెయిరీ డిజిటల్ సేవలు ప్రారంభించి, హెరిటేజ్ డెయిరీకి పాలు పోసే రైతులకు శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హెరిటేజ్ డెయిరీ ప్రొక్యూర్మెంట్ హెడ్ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీకి పాలు పోసే ప్రతి రైతుకు రూ.2 లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పిస్తున్నామన్నారు.పాలు పోసే రైతులకు తమ యొక్క పాల బిల్లులను నేరుగా రైతుల అకౌంట్‌లో 10 రోజులకోసారి జమ చేస్తామన్నారు.హెరిటేజ్ డెయిరీ నుండి వచ్చే సబ్సిడీపై దాణా, కాలుష్యం మినరల్ మిక్చర్, నట్టల నివారణా మందులు అందజేస్తామన్నారు. హెరిటేజ్ ఫిన్ లీజ్ సంస్థ నుండి పాడి పశువులకు లోన్ ఇస్తామన్నారు.డిజిటల్స్ సేవలను ప్రారంభించి ప్రతి రైతుకు నేరుగా డిజిటల్ సేవలను ఉపయోగించుకునేందుకు డిజిటల్ సేవలను ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ సత్యనారాయణ,సీఐఓ బాలాజీ, ఆదివిష్ణు, ట్రస్ట్ హెడ్ శ్రీనివాస్, రీజినల్ హెడ్ నర్సింగరావు, భువనగిరి డెయిరీ మేనేజర్ ఎలిమినేటి కిరణ్, డిజిటల్ టీం సభ్యులు, హెరిటేజ్ డెయిరీ సిబ్బంది, చందుపట్ల గ్రామ పాడిరైతులు నోముల సీదయ్య, మాయ పెంటయ్య, జమ్ముల శ్రీనివాస్, మహిళ రైతు జమ్ముల పద్మతో పాటు 30 మంది రైతులు పాల్గొన్నారు.



మోడీ సభ హాజరైన బూర నర్సయ్యగౌడ్, హరిశంకర్‌గౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాక సందర్భంగా శనివారం ఏర్పాటుచేసిన బహిరంగసభలో భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్యగౌడ్‌తో కలిసి, బీజేపీ రాష్ట్ర నాయకులు, సుధగాని ఫౌండేషన్ చైర్మెన్ సుదగాని హరిశంకర్‌గౌడ్ హాజరయ్యారు.వారు ప్రధానిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.పూలబొకే అందజేసి స్వాగతం పలికారు.

ఏబీవీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ యాదాద్రి భువనగిరి శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నలగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ మాట్లాడుతూ ఏబీవీపీ విద్యార్థులను జాతీయవాదులుగా తయారు చేస్తూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్టూడెంట్ ఆర్గనైజేషన్‌గా విరాజిల్లుతుందన్నారు.గతేడాది 2022-23 ఏబీవీపీ సభ్యత్వ నమోదు 50 లక్షలకు చేరుకుందన్నారు.రాబోయే సంవత్సరం కోటి సభ్యత్వనమోదు చేయడమే టార్గెట్‌గా పెట్టుకొని పని చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,ఎస్ఎఫ్‌డీ విభాగ్ కన్వీనర్ సామల సాయికుమార్, నగరకార్యదర్శి శివ, బొమ్మలరామారం నగర కార్యదర్శి కరుణాకర్, యాదగిరిగుట్ట నగర కార్యదర్శి ముఖేష్, తుర్కపల్లి నగర కార్యదర్శి సాయికుమార్, అక్షయ్, దీపిక, సాయికుమార్ నవదీప్ సంజన లు పాల్గొన్నారు.

సబిహా మదాహత్‌ను ఉద్యోగం నుండి తొలగించడాన్ని పునరాలోచించాలి

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా పదవ తరగతి వార్షిక పరీక్షలలో హిందీ పేపర్ లీకేజీకి బాధ్యులుగా చేస్తూ సబిహ మదాహత్ అనే ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుండి తొలగించడం సరికాదని ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ మైనారిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండీ గులాం ఇద్రీస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం జరిగిన టీఎస్‌మేసా సమావేశంలో ఆయన మాట్లాడారు.హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలకేంద్రంలోని పదవ తరగతి పరీక్షా సెంటర్ నుండి హిందీ పేపర్ లీక్ కావడంతో ఇన్విజిలేటర్ ప్రమేయం లేదన్నారు.అది ముందస్తు పథకం ప్రకారం జరిగిందన్నారు.కిటికీ సమీపంలో కూర్చున్న విద్యార్థి ఇన్విజిలేటర్ తన పనిలో నిమగ్నమై ఉన్న సమయంలో అదును చూసి బయట వ్యక్తికి సహకరించడం వల్ల ఇది జరిగిందన్నారు.బయట నుండి ఒక వ్యక్తి చెట్టు ఎక్కి గోడ దూకి మొదటి అంతస్తులో ఉన్న తరగతి గది కిటికీ వద్దకు చేరుకొని రహస్యంగా పేపర్‌ను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఇతరులకు చేరవేయడం భద్రత వైఫల్యం తప్ప మరొకటి కాదన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ మేస జిల్లా ప్రధాన కార్యదర్శి కలీం, నాయకులు సోహెల్, జహంగీర్ పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో ఈనెల 25,26,27వ తేదీల్లో జరుగనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర 2వ మహాసభలు విజయవంతం చేయాలని పలువురు నాయకులు కోరారు.శనివారం మండలంలోని లచ్చమ్మగూడెం గ్రామంలో వారు పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు.రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను, పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన 9 ఏండ్ల పూర్తి కావస్తున్న రైతుల ఆత్మహత్యలు ఆగలేదన్నారు.దేశంలోని బీజేపీ ప్రభుత్వం రైతును పుట్టెడు దుఃఖంలోకి నెట్టుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు కొర్ర సర్వన్, మందడి అమరేందర్‌రెడ్డి, గూదె నర్సింహ, బొడ్డు అబ్బయ్య,దాసరి పెద్దులు, మేకల ముత్తయ్య, వావిళ్ళ రాములు, దండు ధనంజిరెడ్డి, చిలువేరు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపురం గ్రామానికి మినీబస్సు ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-రాజపేట

రఘునాథపురం గ్రామానికి మినీబస్సును ఏర్పాటు చేయాలని యాదగిరిగుట్ట డిపో సీఐ హుస్సేన్,మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్‌ను రఘునాథపురం ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్‌గౌడ్ కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించి బస్సు ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఈ విషయమై ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్‌రెడ్డి డిపో సీఐ, మేనేజర్లతో ఫోన్‌లో మాట్లాడి బస్సు ఏర్పాటు చేయాలని కోరారు.త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

సాయిగూడెంలో 'బలగం' సినిమా ప్రదర్శన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘం పరిధిలోని రెండవ వార్డులో సాయిగూడెంలో శుక్రవారం రాత్రి, బంధుత్వాల మధ్య, అన్నదమ్ముల అనుబంధం మానవసంబంధాలు, చెదిరిపోతున్న క్రమంలో హాస్య నటుడు వేణు డైరెక్షన్‌లో అద్భుతంగా తెరకెక్కించిన సినిమా బలగం చిత్రాన్ని సాయిగూడెం చెందిన బైరి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రదర్శించారు.గ్రామ ప్రజలను ఒక్కటి చేసిన బైరిమహేందర్‌గౌడ్‌కు ప్రజలు అభినందనలు తెలిపారు.

ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ రిలే నిరాహారదీక్ష

నవతెలంగాణ-ఆలేరు

రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి, ఖాళీలు భర్తీ చేయాలని కోరుతూ మండలకేంద్రంలో శనివారం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గ్యార నరేష్ స్టేట్‌బ్యాంక్ ఆవరణలో దీక్షలను ప్రారంభించారు.అంతకుముందు డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల,విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం ధోరణి అవలంబిస్తుందన్నారు.రాష్ట్రంలో ఒక నియంత పాలన కొనసాగుతుందన్నారు. వేలాదిమంది నిరుద్యోగులు ఆత్మాహత్యాలు చేసుకుంటుంటే సీఎం కేసీఆర్‌కు ఏమాత్రం విద్యార్థులపై, నిరుద్యోగులపై చిత్తశుద్ధి లేదన్నారు.రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేతృత్వంలో సేవ్ తెలంగాణ స్టూడెంట్ యాక్షన్ ఫర్, వేకెన్సీ ఎంప్లాయిామెంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్ లో ఈ వేదిక ద్వారా ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు.సీఆర్.బిస్వాల్ కమిటీ ప్రకారం వెంటనే 1.91లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రిలీజ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాంగోళ్ల శ్రీను, దండు మహేందర్, తోటకూరి రవి, ఎర్రశేఖర్,కొంపల్లి సందీప్,కొలిపాక యాదగిరి,గంధమల్ల ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.



పోచంపల్లి మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్‌గా అపర్ణ రెడ్డి

నవతెలంగాణ-భూధన్‌పోచంపల్లి

తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న న్యాయవాది కొంతం అపర్ణరెడ్డిని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్యం లోని తెలంగాణా ప్రభుత్యం పోచంపల్లి మున్సిపాలిటీకి స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని 37 మున్సిపాలిటీలకు తెలంగాణ ప్రభుత్వం న్యాయవాదులను స్టాండింగ్ కౌన్సిల్స్ నియమిస్తు మార్చి నెలలో ఉత్వరులు జారి చేసిన విషయం విధితమే. తనపైన నమ్మకంతో పోచంపల్లి మున్సిపాలిటీకి స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమించడం పట్ల న్యాయవాది కొంతం అపర్ణరెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఐటీ పురపాలక శాఖా మంత్రి కేటీఆర్, సీనియర్ న్యాయవాది బార్ కౌన్సిల్ సభ్యులు గండ్ర మోహన్‌రావు, విద్యుత్ నియంత్రణ మండలి చైర్మెన్ శ్రీరంగారావు, రంగారెడ్డి జిల్లా కోర్టు జీపీ.రాజేశ్వర్‌రావు, కొంతం గోవర్ధన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



మోడీ బహిరంగ సభకు తరలిన ఆలేరు నాయకులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శనివారం సికింద్రాబాద్‌లో వందేభారత్ రైలును వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల పనులు శంకుస్థాపన ప్రారంభానికి విచ్చేసిన ప్రధాని నరేంద్రమోడీ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభ కార్యక్రమానికి బీజేపీ పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, ప్రధాన కార్యదర్శులు పులిపల్పులమహేష్, కటకంరాజు, జిల్లా సీనియర్ నాయకులు తోటమల్లయ్య, వెంకటయ్య, బందెలసుభాష్,కటకం వెంకటేష్, శ్రీరామోజు హరికృష్ణ, గజరాజులశంకర్ పాల్గొన్నారు.

రూ.5 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పట్టణంలోని 17వ వార్డులో కొల్లోజు వజ్రమ్మ అనారోగ్యంతో మరణించగా 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ పార్థీవదేహానికి పూలమాలలేశారు.అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 17వ వార్డు నాయకులు చెన్న మహేష్, వార్డు అధ్యక్షులు గాదె శ్రీనివాస్, గోపాల్ దాసోజు విశ్వరూప పాల్గొన్నారు.

14న భువనగిరిలో భీమ్‌యాత్ర

నవతెలంగాణ-భువనగిరి

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 14న భువనగిరి పట్టణంలో భీమ్‌యాత్రను అంబేద్కర్ వాదులు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు భీమ్‌యాత్రను జయప్రదం చేయాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, కేవీపీఎస్ జాతీయ కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ కోరారు.శనివారం భువనగిరిలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.అంబేద్కర్ చైతన్య సదస్సు విజయవంతం చేయాలని కోరారు. బట్టు రాంచంద్రయ్య దొనకొండ రాములు, ఈరపాకనర్సింహ, బర్రె సుదర్శన్, బండారురవివర్ధన్, దర్గాయి నర్సింగ్‌రావు, బట్టు నర్సింగ్‌రావు, పల్లార్ల వెంకటేశం, అనంపట్ల కృష్ణ, పాశం శివానంద్, బర్రె ప్రమీల పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కొండాపురం నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్, బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ శనివారం రూ.5 వేల ఆర్థికసాయం, దాసరి చిన్నగురవయ్య 25 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి సురేష్‌యాదవ్,ఉపాధ్యక్షుడు పాంగలఅడవయ్య, నాయకులు దాసరిగురువయ్య, పోచమల్లు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నూతన గ్రామ శాఖ ఎన్నిక

నవతెలంగాణ భువనగిరి రూరల్

భువనగిరి మండలం రామచంద్రపురం గ్రామంలో డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కోర్ కమిటీ ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎడమ పెంటయ్యను గ్రామసభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి గ్రామ శాఖ అధ్యక్షుని పదవి ఇచ్చినందుకు డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషిచేసి అనిల్‌కుమార్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించేందుకు నిరంతరం పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మండల కోర్ కమిటీ సభ్యులు నానంకృష్ణ, చిక్కుల వెంకటేశం,ఎల్లాంలజంగయ్యయాదవ్, తంగాళ్లపల్లి శ్రీనివాసచారి, మట్ట శంకర్‌బాబు, విఠల్, వెంకటేశ్, మైలారం వెంకటేష్, గ్రామ నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ భువనగిరి అబ్బయ్య, అతికం హన్మంతు, సురుపంగచందు, భువనగిరి ఉపేందర్, కోందోజు సాయి, కంసాని నవీన్, సిరికొండ ఉదయ్, ఉగ్గిప్రసాద్, సిరికొండ తేజ, సురుపంగ దినేష్, కొందొజు రోహిత్ పాల్గొన్నారు.

బంధుత్వంతో బలగం

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో పాఠశాల ఆవరణంలో ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పిక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో బంధుత్వాలు కలిపే సినిమాగా బలగం సినిమా ప్రదర్శన శుక్రవారం రాత్రి నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ బలగం సినిమా చూసి కంటతడి పెట్టారు.గతంలో గ్రామాలలో అన్న చెల్లెల సంబంధాలు ఏ విధంగా ఉండాలో ఈ సినిమాలో చూపించారన్నారు.గ్రామంలో ప్రతిఒక్కరూ బలగం సినిమా చూసి బంధుత్వాలను పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంట్రుకమధు,నాయకులు రమేష్, ఐలయ్య,గణేష్, యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఏయిమ్స్ భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన ప్రధాని

నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ ఏయిమ్స్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 1366 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి భవన నిర్మాణాలకు శనివారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ సికింద్రాబాద్ పేరడ్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభ నుండి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి ఏయిమ్స్ ప్రాంగణంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకొని రాబోయే సంవత్సరం ఏప్రిల్ నెలలో 750 పడకలుతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ప్రారంభించనున్నట్టు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, నాయకులు పాదం వినయ్, కుమార్, గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, సతీష్‌నాయక్, సాయి, ప్రసాద్, పాండు, సత్యనారాయణ, శంకర్, సాయి, రవిశంకర్, స్వామి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



వందే భారత్‌కు.. జన వందనం

- కిక్కిరిసిన రైల్వే స్టేషన్
- ఘన స్వాగతం పలికిన విద్యార్థులు, ప్రజలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ప్రారంభించిన సికింద్రాబాద్ – తిరుపతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. సికింద్రాబాద్ నుండి బయలుదేరిన వందే భారత్ రైలు చూసేందుకు నల్లగొండ రైల్వే స్టేషన్‌కు జిల్లా కేంద్రంలోని పట్టణ వాసులతోపాటు విద్యార్థులు, పరిసర గ్రామ ప్రజలు వేలాదిగా తరలిరాగా నల్లగొండ రైల్వే స్టేషన్ రద్దీతో కిక్కిరిసిపోయింది. మధ్యాహ్న 1:37 గంటలకు నల్లగొండకు చేరుకున్న వందేమాతరం భారత్ రైలు 1: 46 కు నల్లగొండ స్టేషన్ నుండి తిరుపతికి బయలుదేరింది. సెల్ ఫోన్లో రైలును బంధించేందుకు, ఆగిన తర్వాత రైలు వద్ద నుంచి ఫోటోలు దిగేందుకు జనం పోటీపడ్డారు. కొంతమంది రైల్లోకి ఎక్కి లోపల ఉన్న సీట్ల తీరును, క్యాబిన్ పరిశీలించి సెల్ఫీలు దిగారు. కాగా బీజేపీ శ్రేణులు, రైల్వే శాఖ అధికారులు రైలుపై పూలు చల్లి స్వాగతం పలికారు.



రైలులో ప్రత్యేకతలు...

ఇది మన దేశంలో నడిచే వందే భారత్ రైళ్లలో 12వది. ఇప్పటికే 11 రైళ్లు దేశంలో నడుస్తున్నాయి. అయితే 12వ వందే భారత్ రైలు సొంత టెక్నాలజీతో భారతదేశంలో తయారు చేయబడ్డ రైలు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేసే ఈ రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి తిరుపతికి ఎనిమిదిన్నర గంటల్లో చేరుకుంటుంది. ప్రయాణికుల కోసం ఈ రైలులో నూతనంగా ఆటోమేటిక్ డోర్లు, కిటికీలను అమర్చారు. సమయానికి అనుగుణంగా ద్వారాలు వాటంతట అవే తెరుచుకొని మూసి వేయబడతాయి. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన మరుగుదొడ్లు ఇందులో ఉన్నాయి.

రైలు టికెట్ ధరలు...

వారానికి ఆరు రోజులు మాత్రమే నడిచే ఈ రైలు టికెట్ల రేట్లను పరిశీలిస్తే నల్లగొండ నుండి గుంటూరుకు చైర్ కార్‌కు రూ.680, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌కు 1,247, నల్లగొండ నుండి ఒంగోలుకు చైర్ కార్‌కు 900, ఎగ్జిక్యూటివ్ చైర్ కారుకు 1695, నెల్లూరుకు చైర్ కార్‌కు 1,075, నాన్ చేరుకారుకు 2,045, తిరుపతికి చైర్ కారుకు 1,530, నాన్ చైర్ కారుకు 2,780 రూపాయలు, అదేవిధంగా నల్లగొండ నుండి సికింద్రాబాద్‌కు చైర్ కారుకు 470, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌కు 900 రూపాయలుగా టిక్కెట్ల ధరలను భోజనంతో కలిపి నిర్ణయించారు. అయితే టిఫిన్ ఇతర ఆహార పదార్థాలు లేకుండా కేవలం టిక్కెట్టు మాత్రమే కావాలనుకుంటే 250 రూపాయల వరకు ధర తక్కువగా ఉంటుందని, అది టిక్కెట్ పొందే సమయంలోనే బిల్ జనరేట్ అవుతుందని రైల్వే అధికారులు పేర్కొంటున్నారు. అయితే ప్రతిరోజు ఉదయం 7.19 గంటలకు నల్లగొండ నుండి తిరుపతికి రైలు బయలుదేరుతుంది. తిరిగి మరల అక్కడినుండి రాత్రి 10.9 గంటలకు బయలుదేరుతుందని అధికారులు పేర్కొన్నారు. అయితే రైలుకు ప్రతి మంగళవారం సెలవు దినంగా నిర్ణయించారు.

రైలు కోసం ఎదురుచూస్తున్నా...

తోలేటి రవీందర్ కుమార్ (గుంటూరు)



నేను నల్లగొండలో పని చేస్తూ ఉంటాను. మాది సొంత ఊరు గుంటూరు. ప్రతి శనివారం నేను గుంటూరు వెళ్తాను. గతంలో సికింద్రాబాద్ – వైజాగ్ రైల్లో కూడా ప్రయాణం చేశాను. ఎంతో కన్వీనెంట్‌గా ఉంటుంది. ఇలాంటి రైళ్లు ఇంకా ఎక్కువగా రావాలి.

మొదటిసారి ప్రయాణం సంతోషంగా ఉంది

డాక్టర్ స్వర్ణలత (నల్లగొండ)



మా అమ్మాయి కేంద్రీయ విద్యాలయంలో చదువుతుంది. తనతో పాటు నేను గుంటూరు వెళుతున్నాను. మొదటిసారి రైల్లో ప్రయాణం చేయడం సంతోషంగా ఉంది. కొత్త టెక్నాలజీతో తయారు చేసిన రైలులో సౌకర్యాలు బాగున్నాయంటున్నారు.



బాంధవ్యాల 'బలగం'కు సన్మానం

బుడగ జంగాల కళాకారులకు రెండు లక్షల ఆర్థిక సాయం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బలగం సినిమాతో జనాలలో మార్పు వస్తుందని, అన్నదమ్ములు కలిసి ఉంటున్నారని, తల్లిదండ్రులను దగ్గరకు తీసుకుంటున్నారని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పల్లెటూరి సెంటిమెంటును.. కుటుంబ బంధాల గొప్పతనాన్ని ఎంతో బాగోద్వేకంతో తెరకెక్కించిన చిత్ర బృందాన్ని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సన్మానించారు. జిల్లా కేంద్రంలోని గుండెగోని మైసయ్యగౌడ్ ఫంక్షన్ హాల్‌లో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్ర దర్శకుడు వేణు, నిర్మాత దిల్‌రాజు, ఆయన కుమార్తె హన్షిత, ఇతర నటీనటులు కార్యక్రమానికి హాజరవ్వగా ప్రతీక్‌రెడ్డి సీఈఓ గోనారెడ్డితో కలిసి వారిని సన్మానించారు. సినిమా చివరి భాగంలో కన్నీరు పెట్టించేలా పాట పాడిన బుడగ జంగాల కళాకారులకు పస్తం మొగిలయ్య, కొమురమ్మ దంపతులకు రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. దిల్ రాజు దిల్ ఉన్న మనిషి అని ఆయన భారీ బడ్జెట్ సినిమాలు తీయగలిగినప్పటికీ కొత్త వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ సినిమాలు తీస్తున్నారని అన్నారు. దర్శకుడు వేణు చిత్రాన్ని అద్భుతంగా తిరకెక్కించాడని ప్రశంసించారు. మొగులయ్య డయాలసిస్‌కు అయ్యే ఖర్చును పూర్తిగా భరిస్తానని, కిడ్నీ మార్పిడికి తనవంతు సహాయం చేస్తానని, ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ వారి కుటుంబానికి అండదండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు నుండి గుండెగోని మైసయ్యగౌడ్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని విజయ గార్డెన్‌లో నేడు ఉదయం 10 గంటలకు మర్రిగూడ మండలంలోని తిరగండ్లపల్లి, ఎరగండ్లపల్లి, మర్రిగూడ, వట్టిపల్లి, భీమనపల్లి ఎంపీటీసీ పరిధి గల గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సమ్మేళనానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి


శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రంజాన్ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకుని, మత సామ్య రస్యానికి ప్రతీకగా నిలవాలని శాసనమండలి చైర్మన్ గుప్త సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి నల్లగొండ పట్టణంలోని పోలీస్ ఆడిటోరియంలో గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అధ్యక్షతన ముస్లింలకు దావత్ ఏ ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలోని ప్రజలతో పాటు తెలంగాణ, తెలుగు ప్రజలందరూ శాంతి భద్రతలను కాపాడుతూ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలన్నారు. ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు అత్యంత భక్తి శ్రద్దలు క్రమశిక్షణ తో ఉపవాస దీక్షలు చేస్తారన్నారు. కార్యక్రమంలో తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుల్లెంల వెంకట్ నారాయణ గౌడ్, బషీరుద్దీన్, శ్రవణ్ కుమార్, దుబ్బా అశోక్ సుందర్, హన్ను బాయ్, కనగల్ ఎంపీపీ కరీం పాషా, జెడ్పిటిసి చిట్ల వెంకటేశం, ఎండి కాసిం తదితరులున్నారు.

పూలే జయంతి సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నిడమానూరు



ఈనెల 11న హాలియా పట్టణంలో జరిగే సామాజిక విప్లవకారులు, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సభకు ప్రజలు అత్యధికంగా హాజరై విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు అన్నెబోయిన కొండల్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో జయంతి సభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ పూలే పోరాటస్ఫూర్తితో బీసీలంతా ఐక్యం కావాలని రాజ్యాధికార దిశగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు అన్నెబోయిన నాగరాజు, మర్రి కృష్ణంరాజు, కొల్లి గణేష్, నారబోయిన మహేష్, తేలకపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



వడ్రంగి కార్మికుడు మృతి

నవతెలంగాణ-చండూర్

ఇంటి నిర్మాణ పైకప్పు పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు వడ్రంగి కార్మికుడు మృతి చెందిన సంఘటన శనివారం చండూర్ మున్సిపల్ కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ కేంద్రానికి చెందిన నారబత్తుల సైదాచారి (46) రోజువారీగా వడ్రంగి పని చేసుకుంటూ ఈనెల 6న మున్సిపల్ కేంద్రంలో ఓ ఇంటి నిర్మాణ పైకప్పు పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడి తల తీవ్రమైన గాయాలు అయ్యాయి. వెంటనే నల్గొండ జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం గాంధీ హాస్పిటల్ లో తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృత్యునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఆర్థిక సాయం

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మృతిని కుటుంబానికి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి, బీజేపీ నాయకులు కోమటి వీరేశం, కోడి శ్రీనివాసులు, గుంటి వెంకటేశం కొత్తపాటి సతీష్, సంకోజు బ్రహ్మం, బోడ వెంకటేశం, భూతరాజు అంజమ్మ దేవదాస్, కొత్త అంజిబాబు, రాపోలు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పట్టణ యువజన కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్ అధ్యక్షతన యువజన కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు తుమ్మల నాగరాజురెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా పరిపాలన చేస్తూ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నదని తెలిపారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు సహకరిస్తూ గెలుపు కోసం శ్రమించి ఈసారి కూడా భారిమేజార్టితో గెలిపించికొని నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు జోగు శ్రీకాంత్, యూత్ నాయకులు యాసిన్, గణేష్, వంశీ, రాజేష్, చింటు, నాని, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలిరావాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నవతెలంగాణ-చింతపల్లి

ఈనెల 15న చింతపల్లి మండల ఆత్మీయ సమ్మేళనలం నిర్వహిస్తున్నట్లు, ఈ సమ్మేళనానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. శనివారం చింతపల్లిలో సాయిసుమంగలి పంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి గెలుపొంది బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. అబ్ కీ బార్...కిసాన్ కీ సర్కార్ నినాదంతో జాతీయ రాజకీయాల్లోకి సీఎం కేసీఆర్ ప్రవేశించారని తెలిపారు. ఈనెల 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి,ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు నట్వ గిరిధర్, బిఆర్ఎస్ నాయకులు ఉజ్జిని కిషన్‌రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బీసీ సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా, రైతు విభాగం మండల అధ్యక్షులు మర్రు రామారావు, మహిళా మండల అధ్యక్షురాలు పున్‌రెడ్డి సుమతిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, యూత్ అధ్యక్షులు ఉజ్జిని నర్సింహరావు, ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్, సోషల్ మీడియా అధ్యక్షులు బాదేపల్లి పులిరాజుగౌడ్, కార్మిక విభాగం అధ్యక్షులు జిట్టా జగదీష్, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆరెకంటి మురళి, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు వేశారు.. నీళ్లు మరిచారు..

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని మాల్ మార్కెట్ యార్డులో నిత్యం రద్దీగా ఉండే బిజినెస్ ప్రాంతమైన మాల్ మార్కెట్ యార్డులో 52 లక్షలతో సీసీ రోడ్లు వేస్తున్నప్పటికీ నియమ నియబ్బందులకు విరుద్ధంగా రోడ్లు వేస్తున్నారని పలువురు రైతులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. సీసీ రోడ్లు వేస్తున్నప్పటికీ నీళ్ళు పోసే నాధుడే కరువయ్యాడని ప్రజలు పేర్కొంటున్నారు. కాంట్రాక్టర్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖమైన నేత అయినప్పటికీ ఒక ఉన్నతమైన మార్కెట్ చైర్మెన్ అయినప్పటికీ ఎవరు ఎదురు చెప్పలేకపోతున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన డస్ట్‌గాని కంకర సమపాలల్లో లేకపోవడం, సీసీ రోడ్ల పర్యవేక్షణ అధికారి కూడా పట్టించుకోవడంలేదని, ఏఈ, డీఈలు కూడా రావటం లేదని ప్రజలు వాపోతున్నారు. మార్కెట్‌కి సంబంధించిన అధికారి మాత్రం అంటి ముట్టనట్టుగా వ్యవరిస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా పై అధికారులు తక్షణమే స్పందించి ప్రజాధనాన్ని వృధా కాకుండా పర్యవేక్షణ చేసి రోడ్లు నాణ్యతగా ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పవిత్రకు డాక్టరేట్ ప్రధానం



నవతెలంగాణ-కేతపల్లి

ఉస్మానియా విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగంలో పరిశోధకురాలుగా పనిచేస్తున్న కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన దేవరకొండ పవిత్రకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ డాక్టరేట్‌ను ప్రధానం చేసినట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయ అధనపు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ సీపీ.వర్ధిని ప్రకటించారు. కోలియస్ బార్బటస్ అను మొక్కలో రొమ్ము క్యాన్సర్ నినయం చేసే ఔషధ గుణాలున్నాయని ప్రొఫెసర్ నిర్మలా బాబు రావు, ప్రొఫెసర్ రోజా రాణి పర్యవేక్షణలో దేవరకొండ పవిత్ర పరిశోధన పూర్తి చేశారు. ఆమె తన పాఠశాల విద్యా టేకుమట్ల ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్, డిగ్రీ సూర్యాపేట ప్రభుత్వ కళాశాల పీజీ, పీహెచ్‌డీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె భర్త దేవరకొండ రవి, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, సన్నిహితులు, ప్రొఫెసర్‌లు, పరిశోధకులు ఆమెను అభినందిస్తు హర్షం వ్యక్తం చేశారు.

పదవ తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా పరిశీలించారు. ఈ పర్యవేక్షణలో డిప్యూటీ తహసిల్దార్ రాగ్య నాయక్, మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో బలగం ప్రదర్శన

చింతపల్లి : చింతపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో బలగం ప్రతి ప్రదర్శన నిర్వహిస్తున్నారు. అయితే చింతపల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో బీఆర్ఎస్, కాంగ్రెస్ అదే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయా నాయకులతో మాట్లాడి బలగం ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ కొన్ని గ్రామాలలో ఆయా పార్టీలకు విరుద్ధంగా ఇరు వర్గాలకు అతీతంగా బలగం సినిమా ప్రదర్శిస్తున్నారు.

సీఎం కేసీఆర్ చొరవతోనే నందికొండ అభివృద్ధి

- ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ చొరవతోనే నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని నాగార్జున ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ రెడ్డి ఫంక్షన్ హల్‌లో నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కండువ తప్ప మరొక కండవా కప్పుకునే వారు లేకుండా అభివృద్ధి చేసి చూపిస్తున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. మళ్లీ బీఅరెస్‌ను గెలిపిస్తే నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తానని హామిచ్చారు. ఈ సమ్మేళనానికి బిఅరెస్ శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ రాంచందర్ నాయక్, జడ్పీ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మెన్ విజయేందర్‌రెడ్డి, జడ్పీటీసీ అబ్బీడి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ అనూష శరత్‌రెడ్డీ, రాష్ట్ర నాయకులు సంపత్, కర్ణ బ్రహ్మారెడ్డి, సాగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ మంద రఘువీర్ బిన్నీ, మార్కెట్ చైర్మన్లు జువాజీ వెంకటేశ్వర్లు, మర్ల చంద్రా రెడ్డి,హాలియా మున్సిపాలిటీ చైర్మన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి సొంత పార్టీ కౌన్సిలర్లు డుమ్మా

నందికొండలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఒక్కరు కాదు ఇద్దరు కాదు ఏకంగా ఏడుగురు సొంత పార్టీ కౌన్సిలర్లు డుమ్మా కొట్లారు. నందికొండలో బీఆర్ఎస్ పార్టీలో ఆధిపత్య పోరు కొనసాగుతుందనే చర్చ కొనసాగుతుంది. హ్యాట్రిక్ లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తూ..ఆత్మీయత పంచె ప్రయాత్నాల పేరిట గులాబీ కుటుంబ సభ్యుల్లో ఉన్న విభేదాలను చేరిపి ఐకమత్యంతో పనిచేసే విధంగా పార్టీ క్యాడర్ కు ఆత్మీయ సమ్మేళనం పేరిట సమాయత్తం చేస్తుంటే ఇదేమి పట్టనట్లు నందికొండ కౌన్సిలర్లు సమ్మేళనానికి రాకపోవడంపై పార్టీ వర్గాల్లో చర్చ కొనసాగుతుంది.

వందే భారత్ ఎక్స్ ప్రెస్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రధాని మోడీ శనివారం ప్రారంభించిన వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు మిర్యాలగూడ మీదుగా వెళ్ళింది. సికింద్రాబాద్ టూ తిరుపతికి వెళ్లే ఈ రైలు శనివారం ప్రారంభించి ట్రయిల్ రన్ వేశారు. ఉదయం 11.30 గంటలకు ప్రారంభమైన ఈ రైలు మధ్యాహ్నం 1.40 గంటలకు మిర్యాలగూడకు చేరింది. 8 భోగీలు ఉన్నా ఈ రైలు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. కేంద్ర విద్యాలయ విద్యార్థులతో వచ్చిన ఈ రైలు మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో ఐదు నిమిషాల పాటు ఆగింది. ఆ సమయంలో బీజేపీ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు రైలు చూసేందుకు పెద్ద ఎత్తున స్టేషన్‌కు తరలివచ్చారు. కైరలి పాఠశాల విద్యార్థులు వివిధ వేషాదరణతో జాతీయ జెండాతో స్వాగతం పలికారు. సామాన్య ప్రజలు రైలు ముందు నిలబడి సెల్ఫీలు తీసుకున్నారు. డీఎస్పీ వెంకటగిరి ఆధ్వర్యంలో సీఐ నరసింహారావు పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



చిట్యాలటౌన్ : వందే భారత్ రైలుకు చిట్యాల రైల్వే స్టేషన్‌లో శనివారం ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. చిట్యాల పట్టణ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు, మరికొందరు కుటుంబ సమేతంగా రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. రైలు చిట్యాల స్టేషన్‌కు చేరుకోగానే ప్రజలు పెద్ద ఎత్తున వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. రైల్వే స్టేషన్ పరిసరాలు వాహనాలతో కిక్కిరిసి పోయాయి.

ఉత్సవ కమిటీ వైస్ చైర్మెన్ జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మెన్‌గా శనివారం మిర్యాలగూడ పట్టణానికి చెందిన జాజుల లింగంగౌడ్ నియమించారు. దానికి సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ సందర్భంగా జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిబాపూలేను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జ్యోతిబాపూలే 197వ జయంతిని ఏప్రిల్ 11 న ప్రతి గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని కోరారు. తనను నియమించిన సీఎం కేసీఆర్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

కేజీబీవీ పాఠశాల ఎస్ఓను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కొండమల్లేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాల ఎస్ఓను వెంటనే సస్పెండ్ చేయాలని పలు విద్యార్థి సంఘల నాయకులు శనివారం కొండమల్లేపల్లి పట్టణంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి సంఘల నాయకులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పట్టించుకోకుండా నాణ్యమైన భోజనాన్ని అందించడం లేదని మెయింటెనెన్స్ బిల్లులను కాజేస్తున్న ఎస్ఓను వెంటనే విధులనుంచి తొలగించి ఆమె స్థానంలో మరో ఎస్ఓను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు ఆర్.లక్ష్మణ్ నాయక్, నాగరాజు, ఎండీ. ఖదీర్, మురళీకృష్ణ,, వెంకటేష్, సేవ, అఖిల్, కోటేష్ ,శివ, అశోక్, శ్రీకాంత్, నరేష్ తదితరలు పాల్గొన్నారు.

తెలంగాణలో ప్రతి ఇంటికి కేసీఆర్ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు లింగంతో పాటు బీజేపీకి చెందిన 30 మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గులాబీ కండువాలను కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటానన్నారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ ఎస్సీ మోర్చాం మండల అధ్యక్షుడు రాజేష్, సురేష్, శ్రీను, జానీ, జానయ్య, మణికంఠ, దేవేందర్, సురేష్, మల్లేష్ ,జనార్ధన్ ,తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దస్రు నాయక్, కేసాని లింగారెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, బస్కుల కాశయ్య, వేముల రాజు, బొడ్డు పల్లి కృష్ణ, యుగంధర్‌రెడ్డి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల ఎస్ఓపై చర్యలు తీసుకుంటాం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థుల సమస్యలను పట్టించుకోనటువంటి పాఠశాల ఎస్ఓపై విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి అన్నారు. శనివారం పట్టణంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపైన పాఠశాల ఎస్ఓను నిలదీశారు. దీంతో ఎస్ఓ పొంతనలేని సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా పాఠశాలలో జరిగిన సంఘటనపై మౌలిక వసతులు సక్రమంగా లేక ఉపాధ్యాయుల సమన్వయ లోపంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్టు వార్తల్లో రావడం జరిగిందని తెలిపారు. దాని ఆధారంగానే పాఠశాలను సందర్శించినట్టు తెలిపారు. పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని, పాఠశాల నియమ నిబంధనలు పాటించని ఎస్ఓపైన ఉపాధ్యాయులపైన వీలైనంత త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటాని పేర్కొన్నారు. వీరి వెంట డీసీడీ ఈఓ సరళ, సీఐ శ్రీనివాస్, ఎస్సై వీరబాబు తదితరులు ఉన్నారు.

ఐకేపీ కేంద్రాలు ప్రారంభించాలి

నవతెలంగాణ-మాడుగులపల్లి

ఐకేపీ కేంద్రాలు ప్రారంభించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కిసాన్ కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల ఐకేపీ సెంటర్లలో శనివారం మండల కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతుల వరి ధాన్య కల్లాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్లెల సైదులు, ఎంపీటీసీ బట్టు రాధా-మాధవరెడ్డి, వేములపల్లి మండల అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, పూసలపాడు సీనియర్ నాయకులు చేపూరి సత్యనారాయణ, వేములపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్ల సత్తిరెడ్డి, వేములపల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పుట్టల వెంకన్న, కొమ్ము ఎన్ఎస్‌యూఐ నాయకులు బొంగర్ల వినోద్, తదితరులు పాల్గొన్నారు.